# విశ్వంవాయిస్

ఆవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

7th ANNIVERSARY CELEBRATIONS

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 223 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం 03 ఏప్రిల్ 2024 | పేజీలు : 12 | వెల: 2/-



DOWNLOAD APP
విశ్వంవాయిస్
DOWNLOAD

విశ్వంవాయిస్ మొబైల్ యాప్
ముఖ్య విశేషాలు:
* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం

www.viswamvoice.com/download


## పింఛన్ల పంపిణీ చేపట్టేలా జగన్ సర్కారును

# ఆదేశించండి


### ఈసీకి చంద్రబాబు లేఖ

వాలంటీర్లపై ఎన్నికల సంఘం ఆంక్షల కొరడా

ఏపీలో నిలిచిన పెన్షన్ల పంపిణీ

చంద్రబాబే అందుకు కారణమంటూ వైసీపీ విమర్శల దాడి

వైసీపీ కావాలనే పెన్షన్లు ఆలస్యం చేస్తోందంటూ టీడీపీ కౌంటర్ అటాక్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** వాలంటీర్లపై ఎన్నికల సంఘం ఆంక్షల కొరడా ఝళిపించిన

వివరాలు 2లో..

## వదలబొమ్మాళీ అంటున్న

# పశుపతి



- సమాధి నుంచి లేచొచ్చిన పశు పతిలా!..
- చంద్రబాబుపై జగన్ పంచులు
- ఆరో రోజు జగన్ మేమంతా సిద్ధం యాత్ర
- మదనపల్లెలో భారీ బహిరంగ సభ
- చంద్రబాబును పశుపతితో పోల్చిన జగన్

మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా ఆరో రోజు సీఎం జగన్ అన్నమయ్య జిల్లాలో పర్యటించారు. రోడ్ షోలు నిర్వహిస్తూ, సామాన్యులను పలకరిస్తూ ముందుకుసాగారు. అనంతరం మదనపల్లెలో బహిరంగసభ నిర్వహించిన జగన్.. చంద్రబాబు మీద, టీడీపీ మీద విరుచుకుపడ్డారు. చంద్రబాబును అరుంధతి సినిమాలో పశుపతి క్యారెక్టర్‌తో పోలుస్తూ సెటైర్లు గుప్పించారు. తన మనుషుల ద్వారా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి.. ఒకటో తేదీ పింఛన్లు రాకుండా చంద్రబాబు అడ్డుకున్నారని ఆరోపించారు

**అన్నమయ్య జిల్లా, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో సీఎం వైఎస్ జగన్ దూకుడు పెంచారు. మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్ర చేపట్టిన జగన్.. మంగళవారం అన్నమయ్య జిల్లాలో రోడ్ షో నిర్వహించారు. అనంతరం మదనపల్లెలో జరిగిన బహిరంగసభలో పాల్గొన్నారు. బహిరంగసభలో ప్రసంగించిన జగన్.. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై సెటైర్లు వేశారు. ప్రసంగం మొత్తం పంచులు, ప్రాసలతో చంద్రబాబుపై విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలపై సూటి విమర్శలు

వివరాలు 2లో..





## వికలాంగులు, రోగులకు ఇళ్ల వద్దకే పింఛను

ఇతరులకు సచివాలయం వద్ద

నేటి నుంచి పంపిణీ ప్రారంభం

నూతన మార్గదర్శకాల విడుదల

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** వికలాంగులకు, తీవ్ర అనారోగ్యంతో బాధపడే రోగులకు ఇళ్లవద్దకే పింఛను అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఎన్నికల సంఘం ఖరారుచేసిన మార్గదర్శకాలను మంగళవారం ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో పింఛను పంపిణీకి ఉన్న ఆటంకాలు తొలగిపోయాయి. బుధవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుంది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సిఇఒ తొలుత జారీ చేసిన ఆదేశాలను సవరిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఈ విధివిధానాలను రూపొందించింది. పంచాయతీరాజ్ %--% గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్

వివరాలు 2లో..

## శనివారం లోగా ఏపీపీఎస్సీ గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాలు!

మెయిన్స్‌కు 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసే అవకాశం

వేర్వేరు కారణాల దృష్ట్యా మెయిన్స్‌కు అభ్యర్థుల నిష్పత్తిని పెంచాలంటూ విజ్ఞప్తులు

పరిశీలిస్తున్న ఏపీపీఎస్సీ అధికారులు.. ప్రిలిమ్స్ లోగా నిర్ణయానికి అవకాశం

వివరాలు 2లో..

## బడుల్లో ఇక రోజూ మూడుసార్లు.. వాటర్ బెల్స్

### ఏపీలో దంచికొడుతున్న ఎండలు విద్యాశాఖ కీలక నిర్ణయం



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్** ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఏపీలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వాటర్ బెల్స్ మోగించాలని ఏపీ విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. విద్యార్థులు డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు రోజులో మూడు సార్లు బెల్స్ మోగించాలని ఈ మేరకు అన్ని పాఠశాలలకు విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఉదయం 8.45, 10.50, 11.50 నిమిషాలకు మూడు సార్లు గంట కొట్టాలని అన్ని సర్కారీ

వివరాలు 2లో..

## స్కూళ్లకు 50 రోజుల పాటు సెలవులు

ఏప్రిల్ 24 నుంచి జూన్ 13 వరకు వేసవి సెలవులు

ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం

వివరాలు 2లో..



## అవినాశ్ హంతకుడు... కడపలో అతడు గెలవకూడదనే

# నేను పోటీ చేస్తున్నా: షర్మిల

ఏపీలో పలు ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్

కడప ఎంపీ స్థానం అభ్యర్థిగా షర్మిల

హంతకుడు అవినాశ్ ను ఎంపీ కానివ్వకపోవడమే తన లక్ష్యమని వెల్లడి

ప్రజలందరూ తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఇవాళ ఏపీలో పలు ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన సంగతి తెలిసిందే. కడప లోక్ సభ స్థానం అభ్యర్థిగా ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల పేరు ప్రకటించారు. దీనిపై షర్మిల స్పందించారు. కాంగ్రెస్ తరఫున కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని వెల్లడించారు. అయితే, ఈ నిర్ణయం సులువైంది కాదని తనకు తెలుసని, కుటుంబం నిలువునా చీలుతుందని తెలిసినా నిర్ణయం తీసుకున్నానని స్పష్టం చేశారు. "నా అనుకున్న వాళ్లను జగనన్న నాశనం చేశారు. చిన్నాన్న వివేకాను చంపించిన వారిని జగనన్న వెనకేసుకొస్తున్నారు. తద్వారా హత్యా రాజకీయాలకు దన్నుగా నిలిచారు. చిన్నాన్న హంతకులను జగనన్న కాపాడుతున్నారు. చిన్నాన్నను హత్య చేయించిన అవినాశ్ కు టికెట్ ఇవ్వడాన్ని తట్టుకోలేకపోయాను. అవినాశ్ ఓ హంతకుడు... కడపలో అతడు మళ్లీ గెలవకూడదనే నేను పోటీ చేస్తున్నా. హంతకుడు అవినాశ్‌ను

వివరాలు 2లో..

## ఏపీలో పలువురు ఐఏఎస్, ఐపీఎస్‌లపై

# ఈసీ బదిలీ వేటు




కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం(%Sensational Decision%) తీసుకుంది. ఏపీలోని ముగ్గురు ఐఏఎస్‌లు, ఆరుగురు ఐపీఎస్‌లను బదిలీ చేసింది. అనంతపురం, కృష్ణా, తిరుపతి కలెక్టర్ల మీద ఈసీ బదిలీ వేటు వేసింది. అనంతపురం కలెక్టర్ గౌతమి, కృష్ణా జిల్లా కలెక్టర్ రాజబాబు, తిరుపతి కలెక్టర్ లక్ష్మీ షాలను బదిలీ చేయాలని ఆర్డర్ ఇచ్చింది. ప్రకాశం, పల్నాడు, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు జిల్లాల ఎస్పీలపైనా ఈసీ బదిలీ వేటు వేసింది. చిత్తూరు ఎస్పీ జాషువా, ప్రకాశం ఎస్పీ పరమేశ్వరరెడ్డి, నెల్లూరు ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి, అనంతపురం ఎస్పీ అన్బురాజన్‌ను వెంటనే బదిలీ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. గుంటూరు రేంజ్ ఐజీ పాల్ రాజ్‌ను కూడా విధుల నుంచి తప్పిస్తూ నిర్ణయం తీసుకుంది. వీరిని ఎన్నికలతో సంబంధం లేని పోస్టుల్లోకి బదిలీ చేయాలని ఏపీ ఎన్నికల ప్రధానాధికారికి సీఈసీ ఆర్డర్స్ ఇష్యూ చేసింది. ఈసీ ఆదేశాలను ఏపీ సీఈవో ముకేష్ కుమార్ మీనా.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలకు పంపారు. ఆయా జిల్లాల ఎస్పీల పోస్టులకు ప్యానల్ పంపాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఏపీ సీఈవో ఇచ్చిన నివేదిక, ప్రతిపక్షాల ఫిర్యాదు మేరకు ఎస్పీలపై బదిలీ వేటు వేస్తూ సీఈసీ

వివరాలు 2లో..




## రిజిస్టర్డ్ పార్టీగానే జనసేన..

### ఫ్రీ సింబల్ గా గాజు గ్లాసు గుర్తు

గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ పార్టీల జాబితా విడుదల చేసిన ఈసీ

ఏపీలో త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో... గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ పార్టీలు, గుర్తింపు లేని పార్టీల జాబితాను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకారం ఏపీ సీఈవో పార్టీల జాబితాను విడుదల చేశారు. గుర్తింపు పొందిన ప్రాంతీయ పార్టీల జాబితాలో వైసీపీ, టీడీపీ ఉన్నాయి. వైసీపీకి ఫ్యాన్ గుర్తు, టీడీపీకి సైకిల్ గుర్తును

వివరాలు 2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

# నలుగురు మావోయిస్టులు మృతి



**ఛత్తీస్ ఘడ్:ఏప్రిల్ 02** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజా పూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ చోటుచేసుకుంది. మంగళవారం ఉదయం పోర్చెలి అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందారు. పలువురికి గాయాలు అయినట్లు సమాచారం. ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు

వివరాలు 2లో..

## పింఛన్ల పంపిణీ చేపట్టేలా జగన్ సర్కారును ఆదేశించండి

(మొదటిపేజీ తరువాయి)

నేపథ్యంలో, ఏపీలో పెన్షన్ల పంపిణీపై అయోమయం నెలకొంది. ఈ నేపథ్యంలో, టీడీపీ అధినేత చంద్రబాబు నేడు ఈసీకి లేఖ రాశారు. ఏపీలో పెన్షన్ల పంపిణీ చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని తన లేఖలో కోరారు. సచివాలయ, ఇతర సిబ్బందితో పింఛన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా, ఇంటివద్దకే వెళ్లి పింఛన్ల పంపిణీ చేసేలా ఆదేశించాలని చంద్రబాబు కోరారు. పింఛన్ల పంపిణీపై సెర్ప్ సీఈవో కుట్రలకు పాల్పడుతున్నారంటూ చంద్రబాబు తన లేఖలో ఆరోపించారు. మార్చి 16న ఎన్నికల షెడ్యూల్ రాగా, అదే రోజు నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో, వాలంటీర్లు పెన్షన్ల పంపిణీ చేపట్టరాదంటూ ఈసీ ఆదేశాలు జారీ చేయగా, ఈ వ్యవహారం తీవ్ర రాజకీయ దుమారం రేపింది. చంద్రబాబే వాలంటీర్లపై ఫిర్యాదు చేసి, తద్వారా పెన్షన్ల నిలిపివేతకు కారకుడయ్యాడంటూ వైసీపీ నేతలు విమర్శల దాడి చేస్తుండగా, ఈసీ నిర్ణయాన్ని చంద్రబాబుకు ఆపాదించడమేంటని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. వైసీపీ నేతలు కావాలనే పెన్షన్లు ఆలస్యం చేస్తున్నారని, టీడీపీపై ప్రజల్లో వ్యతిరేకత పెంచాలన్న ఉద్దేశంతోనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని టీడీపీ నాయకత్వం మండిపడుతోంది.

## వదల బొమ్మాళీ అంటున్న పశుపతి

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేసే ధైర్యం ప్రతిపక్షాలకు లేదని. అందుకే అధికారం కోసం అందరూ గుంపులుగా, తోడేళ్లుగా జెండాలు జత కట్టి.. అబద్ధాలతో వస్తున్నారని విమర్శించారు. జెండాలు జతకట్టడమే వారి పని అయితే.. ప్రజల గుండెల్లో గుడి కట్టేలా పనిచేయడమే జగన్ పని అని అన్నారు. ఎంతమంది కలిసి వచ్చినా వాళ్లకు తెలియని విషయం ఒకటుందన్న వైఎస్ జగన్.. 99 మార్కులు తెచ్చుకున్న స్టూడెంట్ పరీక్షలకు భయపడతాడా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలలో 99 శాతం అమలు చేశామన్న జగన్..ఇంత మంచి చేసిన వైసీపీ, ఎంతమంది గుంపుగా వచ్చినా భయపడుతుందా అని ప్రశ్నించారు. 2024 ఎన్నికల్లో మోసాలే అలవాటుగా, అబద్ధాలే పునాదులుగా ఏర్పాటైన ఓ జిత్తులమారి పొత్తుల ముఠాతో యుద్ధం చేస్తున్నామంటూ ఎన్డీయే కూటమిపై జగన్ విమర్శలు సంధించారు. అరుంధతి సినిమాలో సమాధి నుంచి లేచివచ్చిన పశుపతిలా అధికారం కోసం చంద్రబాబు ఐదేళ్ల తర్వాత వదల బొమ్మాళీ అంటూ వస్తున్నారని సెటైర్లు వేశారు. పేదల రక్తం పీల్చేందుకు ముఖ్యమంత్రి కుర్చీని చూసి ఈ పసుపుపతి కేకలు పెడుతున్నారంటూ విమర్శించారు. 2014 ఎన్నికల సమయంలో రంగురంగుల మ్యానిఫెస్టో ప్రకటించిన టీడీపీ కూటమి ఎన్ని హామీలు అమలు చేసిందో చెప్పాలని జగన్ ప్రశ్నించారు. ఇప్పుడేమో సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అని మొదలెట్టారంటూ విమర్శించారు. 2014 కంటే ఇప్పుడు ఇంకా ఎక్కువ హామీలిస్తూ మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారన్న జగన్.. ప్రజలంతా గమనించాలని సూచించారు. ఇక పింఛన్ల పంపిణిపైనా జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తన మనుషుల చేత ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి.. పింఛన్లు అపించారని ఆరోపించారు. నిమ్మగడ్డ రమేష్ చేత ఫిర్యాదు చేయించి పింఛన్లు ఒకటో తేదీ రాకుండా చంద్రబాబు ఆపించారని జగన్ ఆరోపించారు. పింఛన్ సొమ్ము ప్రతి నెలా ఇంటి వద్దకే రావాలన్నా , సంక్షేమ పథకాల లబ్ధి వాలంటీర్ల ద్వారా ఇంటివద్దకే అందాలన్నా వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ పార్టీకి రెండు బటన్లు నొక్కి గెలిపించాలని జగన్ కోరారు.

## వికలాంగులు, రోగులకు ఇళ్ల వద్దకే పింఛను

(మొదటిపేజీ తరువాయి)

ఈ మేరకు తాజా సర్క్యులర్‌ను సెర్ప్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఆర్‌డిఎ పిడిలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లకు పంపించారు. వీటి ప్రకారం లబ్ధిదారులను రెండు విభాగాలుగా విభజించారు. వికలాంగులు, తీవ్ర అనారోగ్యంతో బాధపడేవారు మంచాలకు, కుర్చీలకే పరిమితమైన వృద్ధులు, ఇంటి నుంచి బయటకు రాలేని వారిని మొదటి విభాగంలో చేర్చారు. వీరికి సచివాలయ లేదా ఇతర ప్రభుత్వ సిబ్బంది ఇళ్ల వద్దకే వచ్చి పింఛను అందిస్తారు. మిగిలిన లబ్దిదారులు గ్రామ/వార్డు సచివాలయం వద్దకు వెళ్లి పింఛను తీసుకోవాల్సి ఉంటుంది.

%సచివాలయం వద్దకు వెళ్లి పింఛను తీసుకునే లబ్ధిదారులు తమతో పాటు తప్పనిసరిగా ఆధార్‌కార్డును తీసుకురావాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. బుధవారం ఉదయం 11 గంటల తర్వాత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించాలని, 6వ తేదీ నాటికి ప్రక్రియ మొత్తం పూర్తి చేయాలని తెలిపారు. దీనికోసం రాష్ట్రంలోని అన్ని గ్రామ/వార్డు సచివాలయాలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పని చేయాలని, పింఛన్ల పంపిణీ పూర్తయ్యే వరకూ అన్ని సచివాలయాలు ఈ సమయాన్ని ఖచ్చితంగా పాటించాలని మార్గదర్శకాల్లో తెలిపారు. పింఛన్ కోసం వచ్చే లబ్ధిదారులకు వడదెబ్బ తగలకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను స్థానిక పరిపాలనా సంస్థలే ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. దీనిప్రకారం గ్రామాల్లో పంచాయతీలు, పట్టణాల్లో మున్సిపాల్టీలు సచివాలయాల వద్ద తాగునీరు, కూర్చునేందుకు బల్లలు, నీడ కోసం టెంట్‌లు, తదితరాలను ఏర్పాటు చేసుకోవాల్సివుంటుంది. పింఛన్ల పంపిణీ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని, పింఛన్‌దారులకు పింఛన్ అందజేస్తున్నట్లుగా ఫోటోలు దిగటం, ఇతర ప్రచార కార్యక్రమాలు చేయకూడదు, ఒకవేళ ఎవరైనా హద్దు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**-డిబిటి సాధ్యం కాదు**

వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయకూడదంటూ కేంద్ర ఎన్నికల సంఘం ఆంక్షలు విధించటంతో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా పింఛన్లను పంపిణీ చేయాలని రాష్ట్రంలో వివిధ రాజకీయ పక్షాలు పలు దఫాలుగా ప్రభుత్వ యంత్రాంగానికి సూచించాయి. ఒక వేళ అలా కాని పక్షంలో డైరెక్టు బెనిఫిట్ (డిబిటి) పద్ధతిలోనైనా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో పింఛను పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశాయి. అయితే ఇది సాధ్యం కాదని కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. బ్యాంకు ఖాతాల్లో తప్పులు, ఇతర సమస్యల వల్ల అది కూడా సాధ్యపడదని ప్రభుత్వం పేర్కొంది. దీంతో సచివాలయాల్లోనే పింఛన్ల పంపిణీ ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1,27,177 సచివాలయ ఉద్యోగుల్లో (12,770 ఎఎన్‌ఎం, 14,232 అగ్రికల్చర్, ఇతర ఉద్యోగులు కలుపుకుని) చాలా మందికి ఎన్నికల విధులు కేటాయించారని తెలిపింది.

## స్కూళ్లకు 50 రోజుల పాటు సెలవులు

(మొదటిపేజీ తరువాయి)

ఏపీలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9 గంటలు దాటిన తర్వాత ఇంటి నుంచి బయటకు రావాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరగనున్నాయి. ఈ క్రమంలో స్కూళ్లకు ఏపీ ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. ఏప్రిల్ 24 నుంచి జూన్ 13 వరకు సెలవులను ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 50 రోజుల పాటు విద్యార్థులకు సెలవులు రానున్నాయి. ఎండల కారణంగా మార్చి 18 నుంచి రాష్ట్రంలో ఒంటిపూట బడులు నడుస్తున్నాయి. ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ప్రస్తుతం బడులను నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు ఇవ్వనున్నారు.

# పిఠాపురంలో పవన్ బిజీబిజీ..

## ఆంధ్రా బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థనలు

**నేడు నాలుగో రోజు పర్యటిస్తున్న జనసేనాని**

**ప్రార్థనల అనంతరం పొన్నాడ బషీర్ బీబీ దర్గాకు పవన్**

**నేడు తెనాలిలో పర్యటన..12 వరకు తీరికలేని షెడ్యూల్**



**పిఠాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :**

రానున్న ఎన్నికల్లో కాకినాడ జిల్లా పిఠాపురం నుంచి బరిలోకి దిగుతున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ ఉదయం స్థానిక ఆంధ్రా బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం యు. కొత్తపల్లి మండలం పొన్నాడలో బషీర్ బీబీ దర్గాకు బయలుదేరారు. ఆ తర్వాత ఉప్పాడ కొత్తపల్లిలో మహిళలతో సమావేశం అవుతారు. కాగా, పిఠాపురంలో పవన్ నాలుగో రోజు పర్యటనలో బీజీగా గడుపుతున్నారు. పవన్ నేడు పిఠాపురం పర్యటనను ముగించుకుని రేపు తెనాలి వెళ్తారు. 4న నెల్లిమర్ల, 5న అనకాపల్లి, 6న యలమంచిలి, 7న పెందుర్తి, 8న కాకినాడ రూరల్ నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహిస్తారు. 9న ఉగాది సందర్భంగా పిఠాపురంలో నిర్వహించే వేడుకల్లో పాల్గొంటారు. 10న రాజోలు, 11న గన్నవరం, 12న రాజానగరం బహిరంగ సభల్లో పాల్గొంటారు.



# వెయ్యి మందిపై చర్యలు

## సిఇఓ ముఖేష్‌కుమార్ మీనా




డిల్లి:ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినందుకుగానూ రాష్ట్రంలో ఇప్పటివరకు వెయ్యి మందిపై చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. తనన కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ చర్యలు తీసుకున్న వారిలో 556 మంది వాలంటీర్లు ఉన్నారని తెలిపారు. ఎన్నికల నియమావళికి భిన్నంగా ఒక పార్టీకి ప్రచారం చేస్తున్నందుకుగానూ వీరిపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రేషన్ షాపులు నిర్వహణ తదితర ప్రభుత్వ అనుబంధ కార్యక్రమాల్లో ఉన్న మరో 61 మంది రాజకీయ ప్రచారాలు, ప్రదర్శనల్లో పాల్గన్నట్లు తేలడంతో వారిపై కూడా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పద్దతుల్లో ఉద్యోగాలు చేస్తున్న 140 మందిని విధుల నుండి తొలగించినట్లు తెలిపారు. 96 మంది రెగ్యులర్ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని, వీరిలో కొందరిని సస్పెండ్ చేసినట్లు సిఇఓ తెలిపారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలని ఆయన కోరారు.

## తుపాకుల మోతతో దద్దరిల్లిన దండకారణ్యం..

**- నలుగురు మావోల మృత్యువాత...**



ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. తుపాకుల మోతతో దండకారణ్యం దద్దరిల్లింది. బీజాపూర్ జిల్లాలోని గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కోర్చోలి, లేంద్ర అడవుల్లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది.పోలీసులు, నక్సలైట్లు మధ్య జరిగిన కాల్పుల్లో నలుగురు నక్సలైట్లు మృత్యువాతపడ్డారు. భారీ సంఖ్యలో మావోయిస్టులకు గాయాలయ్యాయి. ఘటన జరిగినప్పటికీ పోలీసులు ఇంకా అడవిలోనే ఉండి మావోల కదలికలను పరిశీలిస్తున్నారు. సోదాలు నిర్వహిస్తూ ఆధారాల కోసం అన్వేషిస్తున్నారు. ఘటన జరిగిన ప్రాంతంలో ఏకే 47 తుపాకీ లభ్యమైంది. డీఆర్జీ, సీఆర్పీఎఫ్ కు చెందిన కోబ్రా బెటాలియన్, బస్తర్ ఫైటర్స్, బస్తారియా బెటాలియన్, సీఏఎఫ్ సిబ్బంది మావో వ్యతిరేక ఆపరేషన్ కోసం అడవికి వెళ్లాయి. గంగులూరు ఏరియా కమిటీ నక్సలైట్లు వీరిపై కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఎదురు కాల్పులకు దిగారు. ఇరువైపులా కాల్పులు జరపడంతో నలుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఎన్‌కౌంటర్ ముగిసిన తర్వాత నలుగురు నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. భారీ మొత్తంలో మందుగుండు సామగ్రిని గుర్తించారు. ఎన్?కౌంటర్‌లో పోలీసు బలగాలు క్షేమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనలో గంగలూరు కమిటీ దళానికి భారీ నష్టం వాటిల్లింది. కాగా ఎన్?కౌంటర్‌పై పోలీసు అధికారులు అధికారక ప్రకటన చేయకపోవడం గమనార్హం..

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

తెలుస్తోంది. యితే, అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతాబలగాలకు, మావో యిస్టులు తారసపడ్డట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో భద్రతాబలగాలకు, మావో యిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. మరణించిన మావోయిస్టు మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనా స్థలం వద్ద మందుపాతరలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. పూర్తి వివరాలు తెలయాల్సి ఉంది...

## అవినాశ్ హంతకుడు... కడపలో అతడు గెలవకూడదనే నేను పోటీ చేస్తున్నా : షర్మిలా

ఎంపీ కానివ్వకపోవడమే నా లక్ష్యం. గత ఎన్నికల్లో వివేకా హత్యను వైసీపీ రాజకీయం కోసం ఉపయోగించుకుంది. నేను కడప ఎంపీగా నిలబడాలనేది చిన్నాన్న కోరిక. ఆయన కోరిక నెరవేర్చేందుకే కడప ఎంపీ బరిలో దిగుతున్నాను. ప్రజలందరూ నన్ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేస్తున్నా" అని షర్మిల పేర్కొన్నారు.

## రిజిస్టర్డ్ పార్టీగానే జనసేన..

కేటాయించారు. రిజిస్టర్డ్ పార్టీల జాబితాలో జనసేన ఉంది. జనసేన గుర్తు గాజు గ్లాసును ఫ్రీ సింబల్స్ జాబితాలో ఈసీ ఉంచింది. ఇది జనసేనను కలవరపాటుకు గురి చేస్తోంది. ఈ అంశంపై న్యాయ నిపుణల సలహా తీసుకోవాలని భావిస్తోంది.

## పెన్షన్ పంపిణీకి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

**రంపచోడవరం, విశ్వంవాయిస్**



వృద్ధులకు,వికలాంగులకు ఇతర పెన్షన్ లబ్ధిదారులకు ఇంటి వద్దనే పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని వాలంటర్లకు బదులుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మంగళవారం భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల ఆధ్వర్యంలో చింతూరు ఎంపీడీవోకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు వాలంటరీలకు విధుల్లో బాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన చరవాణులు, సిమ్ కార్డులు తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ఎంపీటీవోను కోరడం జరిగింది. సచివాలయ సిబ్బంది ద్వారా ఇళ్ల వద్దనే పెన్షన్‌లు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతూరు టీడీపీ మండల అధ్యక్షులు ఇలా చిన్నారెడ్డి, చింతూరు మండల బిజెపిపార్టీ అధ్యక్షులు దాసరి వెంకటరమణారెడ్డి (చిట్టిబాబు), జనసేన పార్టీ మండల అధ్యక్షులు మడివి రాజు, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు వాస శ్రీరామ్మూర్తి రెడ్డి, పి రామారావు, కార్యదర్శి ఎమ్ శ్రీరామ్, సీనియర్ నాయకులు పి సల్మాన్ రాజు, యువత ప్రధాన కార్యదర్శి ఎస్ తమ్మయ్య, కె దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## శనివారం లోగా ఏపీపీఎస్సీ గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాలు!

(మొదటిపేజీ తరువాయి)

%ఏపీపీఎస్సీ ఇటీవల నిర్వహించిన గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాలు శనివారంలోగా వెలువడే ఛాన్స్ ఉంది. మెయిన్స్ పరీక్షకు 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. గతంలో 1:50 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసినప్పటికీ.. ప్రశ్నాపత్రం తెలుగు అనువాదంలో తప్పులు రావడం, సన్నద్ధతకు తగిన సమయం లేకపోవడం వంటి కారణాలతో ప్రధాన పరీక్ష రాసేందుకు ఎక్కువ మందికి అవకాశం కల్పించాలనే అభ్యర్థనల నేపథ్యంలో 1:100 నిష్పత్తిలో ఎంపిక చేసే అవకాశం కనిపిస్తోంది. ఈ మేరకు ఏపీపీఎస్సీ, ప్రభుత్వాన్ని అభ్యర్థులు ఇప్పటికే కోరారు. పోస్టుల సంఖ్యకు అనుగుణంగా ఒక్కో పోస్టుకు 100 మంది చొప్పున మెయిన్స్ రాసేందుకు అవకాశమివ్వాలని ఏపీపీఎస్సీ కార్యాలయానికి అభ్యర్థనలు అందుతున్నాయి. వీటిని ఏపీపీఎస్సీ అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రిలిమ్స్ ఫలితాలు వెలువడే నాటికి ఈ అంశంపై అధికారిక నిర్ణయం తీసుకోవచ్చనే అంచనాలున్నాయి. ప్రశ్నపత్రం కఠినంగా ఉండడం, నోటిఫికేషన్ వెలువడిన సమయానికి, ప్రిలిమ్స్ పరీక్షకు మధ్య ఎక్కువ సమయం లేకపోవడం, 'భారత సమాజం' సిలబస్‌కు సంబంధించిన బుక్స్ మార్కెట్‌లోకి ఆలస్యంగా అందుబాటులోకి రావడం వంటి కారణాలను పరిగణనలోకి తీసుకోవాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. మరోవైపు ఇటీవలే నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్‌కు కూడా 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలని పలువురు అభ్యర్థులు విన్నవిస్తున్నారు.

## బడుల్లో ఇక రోజూ మూడుసార్లు.. వాటర్ బెల్స్

(మొదటిపేజీ తరువాయి)

స్కూళ్లను ఆదేశించారు. ఈ మూడు సార్లు ఐదు నిమిషాల చొప్పున మంచి నీళ్లు తాగేందుకు విద్యార్థులకు బ్రేక్ ఇవ్వనున్నారు. అయితే 2019లో కేరళలో తొలిసారిగా కొన్ని పాఠశాలల్లో ఈ వాటర్ బెల్స్ విధానాన్ని ప్రారంభించారు. కేరళలో మంచి స్పందన రావటంతో మిగతా రాష్ట్రాలలో అమలు చేస్తూ వస్తున్నారు. ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో తాజాగా ఏపీ సర్కారు కూడా ఇదే నిర్ణయం తీసుకుంది. లంచ్ బ్రేక్ మాదిరిగా ఇక ఏపీ పాఠశాలల్లో వాటర్ బ్రేక్స్ కూడా ఇవ్వనున్నారు. విద్యార్థులు డీహైడ్రేషన్‌కు గురికాకుండా విద్యాశాఖ తీసుకున్న ఈ నిర్ణయాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు అభినందిస్తున్నారు. మరోవైపు ఏపీలో బుధవారం 10 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ప్రజలంతా జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మరోవైపు నీరు ఎక్కువగా తీసుకుంటూ నీటి శాతం ఉన్న పదార్థాలను ఆహారంలో చేర్చుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వృద్ధులు, చిన్నారులు సాధ్యమైనంతవరకు బయటకు రాకుండా ఉంటే మంచిదని చెబుతున్నారు.

## ఏపీలో పలువురు ఐఏఎస్, ఐపీఎస్‌లపై ఈసీ బదిలీ వేటు

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయం తీసుకుంది. పల్నాడు జిల్లాలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రజాగళం పేరిట ఇటీవల భారీ బహిరంగసభను నిర్వహించాయి. పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలో నిర్వహించిన ఈ సభకు ప్రధాని మోడీ హాజరయ్యారు. ప్రధానమంత్రి పాల్గొన్న ఈ సభలో తలెత్తిన సెక్యూరిటీ లోపాలపై విపక్షాలు పోలీసులకు, ఏపీ సీఈవోకు ఫిర్యాదు చేశాయి. మైకులు పదేపదే మొరాయించడం, సాక్షాత్తూ ప్రధాని ప్రసంగానికి ఆటంకాలు కలగడం సహా భద్రతా లోపాలపై టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు ఈసీకి ఫిర్యాదు చేశాయి. ఈ ఘటనపై ఏపీ సీఈవో నుంచి అందిన నివేదిక మేరకే గుంటూరు రేంజ్ ఐజీ పాల్ రాజ్, పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డిపై ఈసీ బదిలీ వేటు వేసినట్లు తెలిసింది. బదిలీ వేటు వేసిన అధికారులను అందరినీ వేరే అధికారులకు బాధ్యతలు అప్పగించి.. విధుల నుంచి తప్పుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

# ఎడిటర్ వాయిస్

## ఐరాస దాని ఉనికి ఎక్కడ?

ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టుపై జర్మనీ, అమెరికాలు చేసిన వ్యాఖ్యలకు మన విదేశాంగ శాఖ ఘాటుగా సమాధానమిచ్చింది. వాటి కనుసన్నల్లో పని చేస్తున్న ఐక్యరాజ్య సమితి సైతం ఈ అంశంలో జోక్యం చేసుకుంటూ మనదేశానికి ఎన్నికల విషయంలో సలహా ఇచ్చింది. కేజ్రీవాల్ అరెస్టు నేపథ్యంలో %ళా% మనదేశంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తగిన జాగ్రత్తలు పాటించాలని ఐరాస సూచించింది.

అయితే, ఐరాస మన ఎన్నికల విషయంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉంది. ఐరాస పేరుకు మాత్రమే ఉంది. తన ఉనికిని అది కాపాడుకోలేకపోతోంది. దేశాల మధ్య ఘర్ష ణలను నివారించడం, ప్రపంచంలో ఎక్కడా యుద్ధాలు జరగకుండా చూడటం, శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పటం%ళా% ఇవీ ఐక్యరాజ్యసమితి స్థాపనోద్దేశ్యాలు. ఆ సంస్థ ఏర్పడిన నాటి నుంచి తన బాధ్యతలను నెరవే ర్చిన దాఖలాలు ఏవీ లేవు. కనీసం ఉద్రిక్తతలను తగ్గిం చేందుకు కృషి చేసిన దృష్టాంతాలు కూడా లేవు. దేశాల మధ్య యుద్ధాలు సంభవించినప్పుడు శాంతిని పాటిం చాలంటూ ఒక ప్రకటన జారీ చేసి ఊరుకుంటుంది. ఐక్యరాజ్య సమితిని ప్రపంచంలో ఏ దేశమూ పట్టించు కోవడం లేదు. వియత్నాం,ఇరాక్-ఇరాన్‌యుద్ధం, అఫ్గాన్‌లో అంతర్యుద్ధం%ళా%ఇలా చెప్పుకుంటూ పోతే ప్రపంచంలోని వివిధ దేశాల్లో జరిగిన ఘర్షణలను నివా రించడంలో సమితి పూర్తిగా విఫలమైంది.

తాజాగా, ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య, ఉక్రెయిన్-రష్యాల మధ్య యుద్ధాలను సమితి నివారించలేకపోయింది. సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనీ గుటెరెస్ పాలస్తీనాలోని గాజా ప్రాంతంలోని పరిస్థితిని కళ్ళారా చూసి%ళా% మానవీ య సాయాన్ని తక్షణం అందించాలనీ, ఆహారం, ఇతర సామగ్రి సరఫరా గాజాలోని అన్ని ప్రాంతాలకూ నిరా టంకంగా జరిగేలా చూడాలని గత వారం విజ్ఞప్తి చేశారు. అయినా ఎవరూ పట్టించుకోలేదు. తాజాగా, అంతర్జాతీ య న్యాయస్థానం ఈ విషయమై ఇజ్రాయెల్‌కి ఆదేశాలు జారీ చేసింది. సమితి ఆదేశాలను ఏ దేశమూ ఖాతరు చేయడం లేదనడానికి ఇంతకన్నా నిదర్శనం ఏం కావా లి? అటువంటి సంస్థ మన దేశంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా, సక్రమంగా జరుగుతుందని ఆశిస్తున్నట్టు ప్రకటించింది. మన దేశంలో సార్వత్రిక ఎన్నికలు క్రమం తప్పకుండా జరుగుతున్నాయి. ఇప్పుడు 18వ సార్వత్రి క ఎన్నికలకు దేశం యావత్తు సిద్ధమవుతోంది.


ఈ తరుణంలో భారత్‌లో ఎన్నికలను ఎలా జరపాలో, ఎటువం టి జాగ్రత్తలు తీసుకోవాలో ఐక్యరాజ్య సమితి సుద్దులు చెప్పడాన్ని ఏమనుకోవాలి? గడువు ప్రకారం ఎన్నికలు జరిపించకుండా, మొత్తం అధికారాన్ని తమ చేతుల్లోకి తీసుకుని, రాజ్యాంగాలను మార్చివేస్తూ అధికార పీఠాల పై శాశ్వతంగా తిష్టవేస్తున్న సైనికాధికారులు, నియంత ల జోలికి వెళ్ళకుండా ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వా మ్య దేశమైన మనదేశానికి సలహాలివ్వడాన్ని ఏమనుకో వాలి? ఇజ్రాయెల్,రష్యాలు సాగిస్తున్న యుద్ధంలో పాల స్తీనా, ఉక్రెయిన్‌లలో వేలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ మారణహోమాలను నివారించలేక పోయిన సమితికి భారత్‌లోని అంతర్గత పరిస్థితిని గురించి మాట్లాడే హక్కు ఎక్కడిది? భారత్‌లో జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటువేసేందుకు తగిన వాతావరణాన్ని కల్పించాలంటూ సలహా ఇవ్వడం సమితి దుస్సాహసం కాక మరేమిటి? కొద్ది రోజుల క్రితం భద్రతా మండలి తొలిసారిగా ఇజ్రాయెల్ దళాల దాడు లు ఆపాలని కోరుతూ చేసిన తీర్మానంపై అమెరికా ఓటిం గ్‌లో పాల్గొనలేదు. మొత్తం 15 దేశాల్లో 14దేశాలు ఈ ఓటింగ్‌లో పాల్గొన్నాయి. అగ్రరాజ్యమైన అమెరికాకి ఇజ్రాయెల్ ఆప్త దేశమన్న సంగతి యావత్ ప్రపంచానికీ తెలుసు. అగ్రరాజ్యం హోదాను వెలగబెడుతున్న అమెరి కాను ఎందుకు ఓటింగ్‌లో పాల్గొనలేదని సమితి ప్రశ్నించిందా? ఆ తీర్మానంపై వీటో చేయకపోవడమే గొప్ప అన్నట్టు సమితి ప్రధానకార్యదర్శి గుటెరెస్ వ్యాఖ్యానించారు.

ఇలాంటి సందర్భాల్లోనే అగ్రరాజ్యం స్పందించాలి. లేకపోతే దానికి ఆ హోదా ఎందుకు? ఈ విషయమై చెప్పేవారెవరు? భారత్‌లో ఏ చిన్న సంఘట న చోటు చేసుకున్నా, స్పందించే దేశాలు అమెరికాను ప్రశ్నించలేవు. అలాగే, ఆర్థికరంగంలో అమెరికాతో పోటీ పడుతూ అగ్రరాజ్యస్థానంపై ఆశలు పెట్టుకున్న చైనాలో సైతం మానవ హక్కులు అధ్వాన్నంగా ఉన్నా యి. చైనా, రష్యాలలో అధ్యక్షులుగా ఉన్న జిన్‌పింగ్, పుతిన్‌లు జీవితకాల అధ్యక్షులుగా కొనసాగేందుకు రాజ్యాంగాలను మార్చేస్తున్నారు. ఐక్యరాజ్య సమితి ముందుగా తన బాధ్యతలను నెరవేర్చి భారత్ వంటి దేశాలకు సలహాలిస్తే సమంజసంగా ఉంటుంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్



## ఎండాకాలం ఎక్సర్ సైజులు..

# జాగ్రత్తలు ..!

**ఎండాకాలం బయటకు పోతే శరీరం మాడిపోతది. ఇక ఇంట్లో ఉంటే వేడికి కుక్కర్లో ఉన్నట్టు ఒళ్లు ఉడుకుతది. ఎనిమిదిగాక ముందే వెదర్ గిట్ల వేడెక్కుతున్నప్పుడు.. రోజూ చేసే వర్కవుట్ల పట్ల కొంచెం పైలంగా ఉండాలె. ఎండాకాలం వర్కవుట్ చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నరు ఫిట్నెస్ నిపుణులు. ఎండాకాలం వర్కవుట్లు చేసేటప్పుడు.. ఏం చేస్తే మంచిది? ఎట చేస్తే మంచిదో తెలుసుకోవాలి. 'ఏంకాదులే... ఎప్పుడు చేస్తున్నవే కదా' అని జాగ్రత్తలు తీసుకోకుండా ఇష్టమొచ్చినట్లు ఎక్సర్సైజ్ చేస్తే ఆరోగ్యం డిస్క్ లో పడ్డది.**

### నీళ్లు తాగకుండా ఉండొద్దు

"దూపయితనే నీళ్లు తాగుతా' అనే ఫార్ములాను ఈ కాలంలో మర్చిపోవాలె.. వర్కవుట్ చేసేటప్పుడు ఉష్ణోగ్రతని నియంత్రించడానికి శరీరం నీటిని వాడుకుంటది. శరీరంలో లిక్విడ్ లెవల్స్ తక్కువగా ఉంటే కొవ్వుని వాడుకుంటది. ఆ టైంలో వర్కవుట్స్ చెయ్యాలనిపించదు. అయితే అన్ని లిక్విడ్స్ ఒక్కటే కాదని గుర్తుంచుకోవాలె. మార్నింగ్ లేస్తూనే ఓ గ్లాస్ నీళ్లు తాగితే మంచిది. కానీ వర్కపటికి ముందు కెఫీన్ స్థాయి ఎక్కువగా ఉండే కాఫీ తీసుకుంటే బాడీ ఇంకా తొందరగా డీ హైడ్రేట్ అయితరు. కాబట్టి వర్కవుట్ చేసేటప్పుడు ఎప్పుడూ వాటర్ బాటిల్ వెంట ఉంచుకోవాలె. మధ్య మధ్యలోసిస్ చేస్తూ ఎక్సర్ సైజ్లు చేస్తుండాలి.

### ఎండలో ఎక్స్ సైజ్ లొద్దు

ఎనిమిది గొట్టకముందే సూరీడు. సురుక్కుమంటుండు. కాబట్టి ఎండల ఎక్సర్సైజ్లు పెట్టుకోవద్దు. లేత కిరణాలు పడటం ఆగిపోయే లోపే అవుట్ డోర్ పద్యపుటలు ముగించాలి. లేదంటే సాయంత్రం వాతావరణం చల్లగయ్యాక చేసినా మంచిదే. ఎండలో ఎక్కువగా తిరిగితే చర్మ సంబంధిత క్యాన్సర్ వచ్చే అవకాశాలు పెరుగుతయ్. ముఖ్యంగా భయంకరమైన మాలిగ్నెంట్ మెలనోమా క్యాన్సర్ రావొచ్చు. ఉదయం ఎనిమిది నుంచి నాలుగు గంటల మధ్య ఎలాంటి అవుట్ డోర్ ఎక్సర్ సైజ్లు చెయ్యకూడదు.

%సూశ్రీంశీ =ఘుం%: జుట్టుకు రంగు వేస్తున్నారా.. ఈ జాగ్రత్తలు తీసుకోండి.. వారంలో ఎన్నిసార్లు తలస్నానం చేయాలంటేకాబట్టి టైం చెక్ చేసుకుంట ఎక్సర్సైజ్ చెయ్యాలె. ఎత్తు ప్రదేశాలకు జాగింగ్ వద్దు కొంతమందికి ొండలపొంటి పరుగెత్తడం. అంటే ఇష్టం. అయితే ఎండాకాలంలో ఎత్తైన ప్రదేశాలకు జాగింగ్ వెళ్లకపోవడమే మంచిది. ఎందుకంటే అంత ఎత్తులో ఆడ్సిజన్ స్థాయిలు తక్కువుంటయ్. ఎత్తైన కొండల్లో జాగింగ్ కి వెళ్లడం కంటే సమాంతర నేలపై లేదా ట్రెడ్ మిల్ పై జాగింగ్ చెయ్యాలి..

### ఎత్తు ప్రదేశాలకు జాగింగ్ వద్దు

ొంతమందికి కొండలపొంటి పరుగెత్తడం అంటే ఇష్టం. అయితే ఎండాకాలంలో ఎత్తైన ప్రదేశాలకు జాగింగ్ వెళ్లకపోవడమే మంచిది. ఎందుకంటే అంత ఎత్తులో అక్సిజన్ స్థాయిలు తక్కువ ఉంటాయ్. ఎత్తైన కొండల్లో జాగింగ్ కి వెళ్లడం కంటే సమాంతర నేలపై లేదా ట్రెడ్ మిల్ పై జాగింగ్ చెయ్యాలె.

### కాలానికి తగ్గ దుస్తులేసుకోవాలె..

అవుట్ డోర్ ఎక్సర్సైజ్ చేసేటప్పుడు స్కిన్టైట్, పాలిస్టర్ దుస్తులు వేసుకోవద్దు. వేడిని తట్టుకునేలా లూజ్ ఫిట్టింగ్, లేత రంగు దుస్తులు వేసుకోవాలె. కొద్దిసేపే వర్కవుట్ చేసే వాళ్లకయితే డాటన్ బెటరే, కానీ ఎక్కువసేపు వర్కవుట్ చేసేవాళ్లకు ఎండాకాలంలో అధిక చెమట పడుతది. వీళ్లు బ్రీతబుల్ సింథటిక్ స్పోర్ట్సుస్తులను ఎంచుకోవాలి. అవి చెమటని పూర్తిగా పీల్చుకుని బయటకు పంపిస్తది. దీంతోపాటు కూల్ ఫీలింగ్ ఇస్తయ్.

### పెట్ డాగ్ ని తీసుకపోవద్దు

కొందరికి తమ వెంట పెంపుడు కుక్క లేకుంటే వర్కవుట్ చెయ్యబుద్ధి కాదు. మీ పెటాగ్ మీతో పాటు పరుగెడుతున్నప్పుడు మీలో ఉత్సాహం రెట్టింపు అయితుందని తెలుసు. కానీ ఇది ఎండాకాలం. అధిక వేడి, తేమ ఉన్నప్పుడు కుక్కలను బయట తిప్పడం మంచిది. కాదు. అలా మీతో పరుగెతుడున్నప్పుడు. కుక్కల్లో ఎక్కువ ఉష్ణోగ్రత పుడుతది. ఇది దాని ప్రాణాల మీదకు తేవచ్చు. కాబట్టి ఎండాకాలంలో మీ పెలాగ్ ని ఇంటి దగ్గరే వదిలిపోవాలి.

### ఎలక్ట్రోలైట్లు ఉండేలా చూసుకోవాలె

అధిక వేడి, ఉక్కపోతతో చెమట విపరీతంగా వస్తది. చెమట ఎక్కువగా బయటకుపోవడాన్నే 'ఎలక్ట్రోలైట్ లాస్' అంటరు. ఎలక్ట్రోలైట్ లాస్ ఎక్కువ ఉంటే తలనొప్పితో పాటు వాంతులైతయ్. కేవలం నీళ్లు తాగితే ఎలక్ట్రోలైట్లు శరీరానికి అందవు. కాబట్టి సోడియం ఉండే పానీయాలు తాగాలి. దీనికి కృత్రిమ సోడియం పానీయాలపై ఆధారపడటం మంచిది కాదు. కొబ్బరినీళ్లు, చెర్రీ, జ్యూస్, చాకొలెట్ మిల్క్ వంటివి తాగాలి.

### కొంచెం వేగం తగ్గించాలె

ఎనిమిది నిమిషాలకు కిలోమీటరున్నర పరిగెత్తితే.. అంతే దూరానికి ఎండాకాలంలో ఇరవై నిమిషాలు తీసుకోవాలె. ఎండాకాలంలో ఉండే ఉష్ణోగ్రత వల్ల ఏసీజన్లో ఎనిమిది నిమిషాలు.. అవుట్ డోర్లో ఇరవై నిమిషాలకు సమానంగా శక్తి ఖర్చవుతుంది. దీనికి తగ్గట్టుగా జాగింగ్ని ప్లాన్ చేసుకోవాలి. మునపటి దూరమే లక్ష్యంగా పరుగెత్తాలి. కానీ గమ్యం చేరుకోవడానికి ఎక్కువ టైం తీసుకుంటే మంచిది.

### టెంపరేచర్ చెక్ చేసుకోవాలె

చలికాలంలో ఎంత చలి ఉంది.. గాలిలో ఎంత తేమ ఉందో తెలుసుకున్నంకనే అవుట్డోర్ జాగింగ్ లేదా వర్కవుట్స్ చెయ్యడానికి వెళ్లరు చాలామంది. ఎండాకాలంలో మాత్రం అట్ల చెయ్యరు. ఇప్పుడున్న టెక్నాలజీ వల్ల మొబైల్లోనే టెంపరేచర్ చెక్ చేసుకునే అవకాశం ఉంది. కాబట్టి ఎప్పటికప్పుడు టెంపరేచరి ని చెక్ చేసుకుంటే...'ఈ రోజు ఎట్ల ఎక్సర్సైజ్ చేయాలి' అన్నది ముందుగానే ప్లాన్ చేసుకోవచ్చు.

### శరీర సూచనల్ని వినాలి

నిజానికి ప్రకృతిలో వచ్చే మార్పులు ఆధారంగా శరీరం కొన్ని సూచనలు. ఇస్తది. సమ్మర్లో కొద్దిసేపు వర్కవుట్ చెయ్యాగానే అలిసిపోయ్యామనే ఫీలింగ్ కలుగుతది. ఎక్సర్సైజ్ చెయ్యాలన్నా. బద్ధకంగా అనిపిస్తది. శరీరం ఇచ్చే ఈ సూచనలను పట్టించుకోకుండా అలాగే ఎక్సర్సైజ్ కంటిన్యూ చెయ్యొదు. అలాంటి ఫీలింగ్ కలిగిన వెంటనే ఎద్వర్ సైజ్ ఆపెయ్యాలి.




## పెరిగిన సన్ ఫ్లవర్ చమురు దిగుమతులు

### తగ్గిన పామ్ అయిల్ సరఫరా

న్యూఢిల్లీ : భారత్‌కు పామాయిల్ దిగుమతులు పడిపోవడంతో.. సన్‌ఫ్లవర్ ఆయిల్, సోయా వంట నూనెల దిగుమతులు పెరిగాయి. సన్‌ఫ్లవర్ వంట నూనె దిగుమతులు ఫిబ్రవరితో పోల్చితే గడిచిన మార్చిలో 51 శాతం పెరిగాయని రాయిటర్స్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ఇంత గరిష్ట స్థాయిలో పెరగడం రెండవ సారి. ప్రత్యర్థి పామాయిల్ కొనుగోలును తగ్గించడంతో పాటు తక్కువ ధరలో ఇతర వంట నూనెల కొనుగోళ్లను పెంచడానికి దారి తీసిందని.. మలేషియాను ఉద్దేశించి ఐదుగురు డీలర్లు పేర్కొన్నట్లు రాయిటర్స్ తెలిపింది. ప్రపంచంలోనే అతిపెద్ద కూరగాయల నూనెల దిగుమతిదారుగా ఉన్న భారత్ పామాయిల్ కొనుగోళ్లను తగ్గించడంతో అత్యధికంగా ట్రేడ్ అవుతున్న మలేషియా పామాయిల్ ఫ్యూచర్స్‌లో ర్యాలీని పరిమితం చేయగలదని నిపుణులు భావిస్తున్నారు. డీలర్ల అంచనాల ప్రకారం.. గడిచిన మార్చిలో సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులు నెలవారీగా 51 శాతం పెరిగి 4,48,000 మెట్రిక్ టన్నులకు చేరుకున్నాయి. పామాయిల్ దిగుమతులు 3.3 శాతం తగ్గి 4,81,000 టన్నులకు పరిమితమయ్యాయి. ఇది మే 2023 నాటి అతి కనిష్ట స్థాయి.



"పామాయిల్ స్థానంలో పొద్దు తిరుగుడు నూనె దిగుమతులు పెరుగుతున్నాయి. అయినప్పటికీ ఉత్పత్తి సమస్యలు పామాయిల్ ధరలను దృఢంగా ఉంచుతున్నాయి. కొనుగోలుదారులు సన్‌ఫ్లవర్ ఆయిల్‌కు మారేలా చేస్తున్నాయి". అని వెజిటేబుల్ ఆయిల్ బ్రోకరేజీ సంస్థ సన్‌విన్ గ్రూప్ సిఇఒ సందీప్ బజోరియా పేర్కొన్నారు. సన్‌ఫ్లవర్ ఆయిల్ ధరలు చాలా పోటీగా ఉన్నాయని, ఏప్రిల్, మే నెలల్లో కూడా అధిక దిగుమతులు ఉండొచ్చని ఎడిబుల్ ఆయిల్ ట్రేడర్, బ్రోకర్ జిజిఎ రీసెర్చ్ మేనేజింగ్ భాగస్వామి రాజేష్ పటేల్ తెలిపారు. భారత్ ప్రధానంగా ఇండోనేషియా, మలేషియా, థాయిలాండ్ నుండి పామాయిల్ కొనుగోలు చేస్తుంది. మరోవైపు అర్జెంటీనా, బ్రెజిల్, రష్యా, ఉక్రెయిన్ నుండి సోయా, పొద్దుతిరుగుడు నూనెను దిగుమతి చేసుకుంటుంది.

## ఉద్యోగుల పట్ల మెకెన్సీ ఉదారత

### తొలగించిన సిబ్బందికి 9 నెలలు అవకాశం

లండన్ : గ్లోబల్ మేనేజ్మెంట్ కన్సల్టెన్సీ సర్వీసెస్ సంస్థ మెకెన్సీ తమ ఉద్యోగుల తొలగింపుల పట్ల అత్యంత ఉదారతను ప్రదర్శించింది. బ్రిటన్‌లో 3000 మంది ఉద్యోగులను తొలగించడానికి గత ఫిబ్రవరి నోటీసులు ఇచ్చింది. అలా ఉద్వాసనకు గురైన వారికి తొమ్మిది నెలల వేతన పరిహార ప్యాకేజీ, తదుపరి ఉద్యోగాలకు కెరీర్ శిక్షణ అందిస్తామని తెలిపింది. ఇతర కంపెనీల్లో వారు ఉద్యోగం పొందేందుకు తొమ్మిది నెలల గడువు ప్రకటించింది. ఈ సమయంలో కెరీర్ కోచింగ్ కోర్సులు, ఇతర వనరులు ఉచితంగా వాడుకోవచ్చునని పేర్కొంది. ఆ తర్వాత కూడా ఉద్యోగం పొందలేకపోతే తమ సంస్థను వీడాల్సిందేనని స్పష్టం చేసింది.





## ఒక్క రోజులో ఆన్‌లైన్‌లో 709 కార్ల బుకింగ్స్



ముంబయి : భారత్‌లో 24 సంవత్సరాలను పూర్తి చేసుకున్న సందర్భంగా తొలిసారిగా నిర్వహించిన 24 గంటల ఆన్‌లైన్ సేల్స్ ప్రోగ్రామ్‌లో 709 కార్ల బుకింగ్‌లను సాధించినట్లు స్కోడా ఆటో ఇండియా తెలిపింది. దేశంలో డిజిటలైజేషన్ వ్యూహాన్ని మరింతగా విస్తరించనున్నట్లు పేర్కొంది. 'నేమ్ యువర్ స్కోడా' క్యాంపెయిన్ లో భాగంగా డిజిటల్ క్యాంపెయిన్‌తో రాబోయే కాంపాక్ట్ ఎస్‌యువి కోసం ఇప్పటి వరకు 1.50 లక్షల పేరు సూచనలను పొందినట్లు తెలిపింది. తమ అన్ని షోరూంలను డిజిటలైజ్ చేసినట్లు వెల్లడించింది.

## హిండ్‌వేర్ నుంచి ఆక్వా ప్రో వాటర్ సేవింగ్ సొల్యూషన్స్



న్యూఢిల్లీ : ప్రముఖ బాత్‌వేర్ బ్రాండ్ అయిన హిండ్‌వేర్ 'ఆక్వా ప్రో వాటర్ సేవింగ్ సొల్యూషన్స్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇందులో మూడు అధునాతన స్ప్రే మోడ్ నాజిల్‌లను ఆవిష్కరించినట్లు పేర్కొంది. వీటితో 98 శాతం వరకు నీటిని పొదుపు చేయడానికి వీలుందని పేర్కొంది. ఈ వినూత్న పరిష్కారాలను మరింత మందికి సరసమైన ధరకు అందుబాటులో ఉంచడమే తమ లక్ష్యమని హింద్‌వేర్ లిమిటెడ్ బాత్ అండ్ టైల్స్ సిఇఒ సుధాంశుపోఖ్రియాల్ పేర్కొన్నారు.

# టీడీపీకి ఎందుకు ఓటు వేయాలి?

## - నగరంలోని 23వ వార్డు పర్యటనలో ఎంపీ భరత్ సూటి ప్రశ్న..

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

శుష్క వాగ్దానాలతో ప్రజలను నమ్మించి 2014లో రాజమండ్రి ఎంపీగా గెలిచిన మురళీ మోహన్, 2019లో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ రాజమండ్రి నగరానికి ఏమి అభివృద్ధి చేశారో చెప్పగలరా అని ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ సూటిగా ప్రశ్నించారు. ఛాలెంజ్ చేస్తున్నా..ఆ ఇద్దరిలో ఏ ఒక్కరైనా బహిరంగ చర్చకు రాగలరా అని ప్రశ్నించారు. మంగళవారం నగరంలోని 23వ వార్డు గోదావరి బండ్ వాటర్ వర్క్స్ ఎదురుగా గల సాయిబాబా ఆలయం పక్క వీధిలో వినాయకుని ఆలయం వద్ద నుండి ఎంపీ భరత్ వార్డు పర్యటన నిర్వహించారు. ఆ వార్డులో ఇంటింటికీ వెళ్ళి ఓటర్లను కలిసి మద్దతు కోరారు. నగరంలో ఎంపీగా ఆయన చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మెయిన్ రోడ్డు ప్రధాన సెంటర్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న టీడీపీ నేతలు ఎంపీ మురళీమోహన్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ రాజమండ్రి నగరానికి ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని, ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేశారని విమర్శించారు. ఓట్ల కోసం ప్రజల వద్దకు వచ్చి, గెలిచిన తరువాత కనబడని నాయకులకు, ఆ పార్టీకి ఎందుకు ఓటు వేయాలని ఎంపీ భరత్ ప్రశ్నించారు. నేను ఎంపీగా గెలిచిన నాటి నుంచీ మీ మధ్యనే ఉన్నా, నగరాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దానని అన్నారు. మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి, విమానాశ్రయం అభివృద్ధికి రూ.355 కోట్లు, రైల్వే స్టేషను అభివృద్ధికి అమృత్ భారత్ నిధులు రూ.270 కోట్లు, ప్రభుత్వ మెడికల్ కళాశాల, వంద కోట్లతో ఈఎస్ఐ అత్యంత అధునాతన భవన నిర్మాణం, కంబాల చెరువు పార్కు అభివృద్ధి, గ్లో గార్డెన్, పుష్కర్ ప్లాజా, ఈట్ స్ట్రీట్, హ్యాపీ స్ట్రీట్, అనేక పార్కుల అభివృద్ధి, సుబ్రహ్మణ్యం మైదానంలో యాంపీ థియేటర్.. ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేశానన్నారు. నా ఊరు అంటే నా కిష్టం, అభివృద్ధి చేసి ప్రపంచంలోనే అద్భుత నగరంగా నా రాజమండ్రిని చూడాలనే ఆరాటం అన్నారు. నా ఊరు, నా ప్రజలు అంటే అభిమానం ఉంటుందని, వలస పక్షులకు ఏమి అభిమానం ఉంటుందని పరోక్షంగా మాజీ ఎంపీ మురళీమోహన్ ను ఉద్దేశించి అన్నారు. ఇంత అభివృద్ధి చేసి చూపిస్తుంటే ప్రతిపక్షాలు అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారని, కేంద్రం నిధులతో చేయడం గొప్పేముందని ప్రశ్నిస్తున్నారని అన్నారు. అవును కేంద్రం నిధులే..కాదనడం లేదు..మరి ఈ అభివృద్ధిని మాజీ ఎంపీ మురళీమోహన్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అప్పుడు కూడా కేంద్రంలో ఎన్డీఏ అధికారంలో ఉందని, టీడీపీకి మిత్రపక్షం కూడా..మరి ఎందుకు నిధులు శాంక్షన్ చేయించలేదో టీడీపీ నేతలు సమాధానం చెప్పాలన్నారు. చంద్రబాబు హయాంలో ఒక్క ప్రభుత్వ మెడికల్ కళాశాల కూడా ఆంధ్రాలో శాంక్షన్ చేయలేకపోయారని, సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఏకంగా 16 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు శాంక్షన్ చేశారన్నారు. రాజమండ్రి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఖరీదైన వైద్య విద్యను పేద పిల్లలకు ఉచితంగా అందజేయాలనే లక్ష్యంతో జగనన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలు శాంక్షన్ చేశారని ఎంపీ భరత్ తెలిపారు. రాజమండ్రి నగరంలో అభివృద్ధి శరవేగంతో పరుగులు పెడుతోందని, ఆ అభివృద్ధి ఆగకూడదన్నారు. నేను రాజమండ్రి ఎమ్మెల్యేగా మీ అందరి దీవెనలతో గెలిచిన తరువాత మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. గోదావరి బండ్ ను హైదరాబాదు టాంక్ బండ్ కంటే అద్భుతంగా తీర్చిదిద్దుతానని, నగర ప్రజలకు 24 గంటలూ మంచినీటి సరఫరా అయ్యేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్టు తెలిపారు. మన రాజమండ్రిని బహుముఖంగా అభివృద్ధి చేసి ప్రపంచ పటంలో విశ్వ నగరంగా చూడాలనేదే నా కల అన్నారు. ఆ కల సాకారం కావాలంటే మీ అందరి ఆశీస్సులు, మద్దతు నాకు కావాలని, అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, నగర వైసీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, పార్టీ అబ్జర్వర్ రావిపాటి రామచంద్రరావు, పొలసానిపల్లి హనుమంతరావు, వాకచర్ల కృష్ణ, అరవ సురేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పోస్టల్ బ్యాలెట్ పొందడానికి ఫారం 12 డి ద్వారా దరఖాస్తు చేసుకోవాలి

## - కలెక్టర్ మాధవీలత

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

పోస్టల్ బ్యాలెట్ ను ఎన్నికల సమయంలో అత్యవరస విధుల్లో బాధ్యతలు నిర్వహించే వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలనీ, ఆమేరకు సంభందిత ఫార్మెట్ లో వివరాలు రెండు రోజుల్లో అందచేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత ఆదేశించారు.




మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా పరిధిలో ఉండే అత్యవసర సేవలు నిర్వహించే అధికారులకి, శాఖల అధికారుల ప్రతినిధులకు పోస్టల్ బ్యాలెట్ పై అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమిషన్ దేశ వ్యాప్తంగా 33 శాఖలకు చెందిన అత్యవసర సేవలు అందించే ఉద్యోగులకు, తదితరులకి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును కల్పించడం జరుగుతోందనీ అన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా ఓటు వేయాలన్నదే ఎన్నికల సంఘం యొక్క సంకల్పం అని పేర్కొన్నారు. ఆమేరకు సంబంధిత అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించు కోవడానికి ఫారం 12 డి ద్వారా అంగీకారం తెలియ చెయ్యాల్సి ఉంటుందన్నారు. అందులో భాగంగానే నిర్ణీత ప్రోఫా ర్మాలో శు క్రవారం సాయంత్రం కి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ సమయంలో అత్యవసర సేవలు అందించే క్రమంలో విధుల్లో ఉండే వారిని మాత్రమే అధికారులు గుర్తించి వివరాలు అందచెయ్యలన్నారు. అటువంటి వ్యక్తులు వారికీ ఓటు హక్కు కలిగిన నియోజక వర్గానికి నిర్దేశించిన రోజుల్లో వెళ్ళి ప్రత్యక్షంగా పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. కేవలం అత్యవసర సేవలు అందించే వాటిలో ఉన్న కారణంగా ఆయా శాఖల అధికారులు పోస్టల్ బ్యాలెట్ కోసం సిబ్బందిని సిఫార్సు చెయ్యకుండా, జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

ఇటీవల కాలంలో బదలీపై వచ్చిన అధికారులు, ఉద్యోగులు వెంటనే స్థానికంగా పనిచేస్తున్న చోటుకి ఓటు బదలీనీ ఫారం 8 లో చేసుకొవాలని కలెక్టర్ మాధవీలత తెలియ చేశారు.

పోస్టల్ బ్యాలెట్ కి సంబందించిన సమగ్రమైన సమాచారాన్ని నోడల్ అధికారి, జిల్లా హౌసింగ్ అధికారి ముత్యాల శ్రీనివాస్ ద్వారా నేరుగా పొంద వచ్చునని కలెక్టర్ తెలియ చేశారు.
ఈ కార్యక్రమంలో డి ఆర్వో జీ. నరసింహులు, హౌసింగ్ పీడీ ఎమ్.శ్రీనివాస్, డి సి వో ఆర్.శ్రీనివాస్ నాయుడు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న గద్దే వెంకటకృష్ణ చౌదరి



**సీతా నగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతా నగరం మండ లంలో సీని యర్ నాయకులు గద్దే వెంకట కృష్ణ చౌదరి వైసీపీని వీడి టిడిపిలో చేరారు. ఈ పరిణామంతో నియో జక వర్గంలో వైసీపీకి షాక్ తగిలింది. వైసీపీ నియోజకవర్గ బూత్ కమిటి ప్రెసిడెంట్ పదవికి, నియోజకవర్గ వైసీపీ జాయినింగ్ కమిటీ కన్వీనర్ పదవులకు రాజీనామా చేశారు. అనంతరం అనుచరులతో కలిసి రాజానగరం టిడిపి ఇన్చార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి సమక్షంలో టిడిపిలో చేరారు. వెంకట రమణ చౌదరి పార్టీ కండువా కప్పి వెంకట కృష్ణ (నల్లి) ను సాదరంగా ఆహ్వానించారు.

# ఎన్నికల లబ్ధి కోసం టిడిపి పై దుష్ ప్రచారం

## - ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నానాజీ, కోఆర్డినేటర్ సత్తిబాబు, మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** ఫింఛన్లు పంపిణీ సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో బట్వాడా చేయించకపోవడానికి నిధులు కొరతే కారణం గాని ఎన్నికల కమీషన్, తెలుగుదేశం పార్టీ కాదని ఆ పార్టీ కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి అన్నారు. కాకినాడ రూరల్ నియోజవర్గం పరిధిలోని కరప మండలం యండమూరు గ్రామంలో టిడిపి, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ, పార్లమెంట్ అభ్యర్థి తంగళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కి మద్దతుగా నిలిచి రెండు ఓట్లు గ్లాస్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జగన్ రెడ్డి స్వార్ధ రాజకీయం వల్లే ఫించన్ దారులు, వాలంటీర్లు నష్టపోతున్నారన్నారు.

ఫింఛన్ల సొమ్ముతో పాటు ప్రభుత్వ నిధులు ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా సొంత కాంట్రాక్టర్లకు జగన్ దోచిపెట్టడని ఆరోపించారు. ఖజానాలో నిధులు లేకనే పింఛన్ల పంపిణీ చేయలేదని,ఏప్రిల్ 1వ తారీఖు నుంచే ఇంటి వద్దే ఫింఛన్లు పంపిణీ చేయాలని జగన్ రెడ్డి ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదని ప్రశ్నించారు. ఒకటో తారీఖున పెన్షన్లకు ఇవ్వాల్సిన డబ్బును అలాగే జనవరి 23న బటన్ నొక్కిన ఆసరా డబ్బును, ఫిబ్రవరి 16న బటన్ నొక్కిన చేయూత డబ్బును, ఫిబ్రవరి 29న పామర్రులో బటన్ నొక్కిన విద్యా దీవెన డబ్బును, మార్చి 14న బటన్ నొక్కిన ఈబీసీ నేస్తం డబ్బును, ఆరోగ్య శ్రీకి ఇవ్వాల్సిన నిధులు రూ.13వేల కోట్లు మార్చి 16 నుంచి 30వ తారీకు లోపల అంటే 15 రోజుల్లోనే జగన్ రెడ్డి తన అనుకూల కాంట్రాక్టర్లకు మొత్తం దోచిపెట్టారని, దీంతో పింఛన్ల సొమ్ములు ఇవ్వడానికి నేడు ఖజానాలో సరిపడా నిధులు లేవని విమర్శలు గుప్పించారు.

ప్రభుత్వ ఖజానాలో నిధులు ఉంటే 1.35 లక్షల సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులద్వారా యుద్ధప్రాతిపదికన ఫింఛన్లు ఇంటి వద్దే పంపిణీ చేయడం సాధ్యం అవుతుందన్నారు.అందుకే తన దుర్మార్గాన్ని కప్పిపెట్టుకోవడానికి జగన్ రెడ్డి మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ పైన, టీడీపీపైన దుష్ప్రచారం చేయిస్తున్నారన్నారు.



టీడీపీ అధికారంలోకి రాగానే ఇంటి వద్దకే నెలకు రూ. 4,000 పింఛన్ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ కాటకంశెట్టి బాబి, గ్రామ సర్పంచ్ మారేళ్ల శివ జనసేన, టీడీపీ నాయకులు చుండ్రు వెంకన్న రాయ్ చౌదరి, కోటగిరి మహేంద్ర బాబు, బండారు మురళి, గంజా దుర్గాప్రసాద్, సర్వశుద్ధి లోవరాజు, విజ్జన లోవరాజు, ఆచంట సూరిబాబు, ఉడుము శ్రీనివాస్, దేవు వెంకన్న, పలివెల జానకీ రామయ్య, సర్వసిద్ధి ఏడుకొండలు, చాట్ర ఇమ్మానియేల్, మద్దూరి స్వామి, బొజ్జ భవాని సాంబశివరావు పలివెల త్రిమూర్తులు గాయత్రి, రెడ్డిపల్లి నారాయణరావు, తుమ్మలపల్లి మాచర్రావు, రెడ్డిపల్లి భాస్కర్, భోగిరెడ్డి కొండబాబు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్కాన్ శ్రీ జగన్నాధ స్వామి భజన మందిర నిర్మాణానికి సహకరించండి



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
**శివానంద నిమయి దాస్....**

అమలాపురం నల్ల వంతెన రావుల చెరువు రోడ్డు, రామాలయం దగ్గర జనుపల్లి లో ఇస్కాన్ కి ఇచ్చిన 54 సెంట్ల స్థలంలో నిర్మించ నున్న ఇస్కాన్ శ్రీ జగన్నాధ స్వామి మందిరానికి భక్తులు సహకరించాలని ఇస్కాన్ రాజమండ్రి చైర్మన్ శివానంద నిమయి దాస్ కోరారు. వేసవికాలం లో మట్టిని సేకరించి ఈ ఎర్రగుంత నేలను ఏవిదంగా పూడ్చలో పెద్దలతో చర్చించా మన్నారు .మంగళవారం జయంతి ట్రావెల్స్ అధినేత జయంతి సుబ్రహ్మణ్యం ఇస్కాన్ స్థలాన్ని పరిశీలించి తగు విధంగా సహకరిస్తాను అన్నారని దాస్ అన్నారు. ఇటీవల లక్కింశెట్టి. సత్యనారాయణ మూర్తి సహకారం తో ఇస్కాన్ స్థలం లో నూతనం గా బోర్ వేసామన్నారు. త్వరలోనే ఇస్కాన్ ఈ స్థలం లో శ్రీ జగన్నాధ స్వామి భజన మందిరం, బ్రమ్మచారి ఆశ్రమం, వంటసాల, మొదలైన నిర్మాణాలు చేపట్ట నున్నా మన్నారు.ఈ కార్యక్రమం లో స్థానికులు జనుపల్లి గ్రామ ప్రెసిడెంట్ గాణాల భారతి, వేంకటేశ్వరావు, రామాలయం కమిటీ సభ్యులు ప్రభాకర్ , సానబోయిన వీరభద్రరావు , ఇస్కాన్ రాజమండ్రి చైర్మన్ రియు శ్యామ్ సత్య ధర్మ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు

**- ఎండల్లో తిరిగేటప్పుడు వడదెబ్బ తగిలే అవకాశం ఉన్నందున ప్రజల అప్రమత్తత గా ఉండాలి**

**- వడదెబ్బకు గురయ్యే వారికి సత్వరమే వైద్య సేవలు అందించడం జరుగుతోంది.**

**- డిఎంహెచ్ఓ డా. కే.వెంకటేశ్వరరావు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

వేసవిలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం గురించి చాలా జాగ్రత్త తీసుకోవాలని, ఎండల్లో తిరిగేటప్పుడు వడదెబ్బ తగిలే అవకాశం ఉన్నందున, బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, మంచినీళ్లు వంటివి వెంట తెచ్చువెళ్లాలని, వడదెబ్బకు గురయ్యే వారికి సత్వరమే ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కే. వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వడదెబ్బకు గురయ్యే వారికి సత్వరం వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ డా. మాధవీలత ఆదేశాల మేరకు అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు,హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్లలో తగిన ఏర్పాట్లు చేసామన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లతో పాటు వైద్య సేవలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. బస్టాండ్లు, ప్రధాన జంక్షన్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ప్రజలకు పంపిణీ చేసే విధంగా పిహెచ్ సి ల వైద్యులు సంబంధిత ఏఎన్ఎంలు బాధ్యత తీసుకునే విధంగా చర్యలు చేపట్టామన్నారు.

గ్రామాల్లో చిన్నపిల్లలు, వృద్ధులను వైద్య సిబ్బంది పరిశీలించి ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసి, వాటి వినియోగంపై అవగాహన కల్పించాలని తెలిపారు. 108,104 వాహనాల్లో కూడా పూర్తిస్థాయిలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని,వడదెబ్బకు గురి అయితే 108 వాహనాల ద్వారా సకాలంలో ఆసుపత్రికి తరలించాలని పేర్కొన్నారు. వేసవిలో సురక్షిత తాగునీటిని సేవించడంతోపాటు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అతి తీవ్రమైన ఎండలో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, ఇతర కార్మికులు అప్రమత్తంగా ఉండాలని, ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సురక్షిత ప్రాంతాలలో విశ్రాంతి తీసుకోవడం మంచిదని పేర్కొన్నారు.

వేడిగా ఉన్న రోజులలో బహిరంగ ప్రదేశాల్లో తప్పనిసరిగా గొడుగు వాడాలని,తెలుపు రంగు గల పలచటి కాటన్ వస్త్రాలను ధరించుకోనేలా చూసుకోవాలన్నారు.

ఆరుబయట పని వేళ్ళల్లో నెత్తిన టోపీ, లేదా రుమాలు ధరించాలన్నారు.

ఉప్పు కపిన మజ్జిగ లేదా గ్లూకోజు కలిపిన నీటిని అవసరం మేరకు త్రాగేలా జాగ్రత్త వహించాలన, లేదా ఓరల్ రిహైడ్రైషన్ ద్రావణంను (ఓ.ఆర్.యస్) వంటి ద్రవ పదార్ధాలు త్రాగాలన్నారు . వడదెబ్బకు గురి అయినవారిని తక్షణమే శీతల ప్రాంతానికి చేర్చి ప్రథమ చికిత్స



అందించాలన్నారు. వడదెబ్బకు గురి అయినవారిని తడిగుడ్డతో శరీరం అంత రుద్దుతూ, ఐస్ నీటిలో ముంచిన బట్టతో శరీరమంతా తుడవాలన్నారు. శరీర ఉష్ణోగ్రత 1010 ఎఫ్ డిగ్రీలు కంటే లోపునకు వచ్చేవరకు ఐస్ వాటర్ బట్టతో శరీరాన్ని తుడుస్తూ ఉండాలని, ఫేన్ క్రింద గాని చల్లటి గాలి వచ్చేచోట రోగిని ఉంచాలన్నారు. మంచినీరు రోజుకు కనీసం 10 నుండి 15 గ్లాసులు త్రాగాలన్నారు.
ఎండలో నుండి గాని, బయటనుంచి గాని వచ్చినవెంటనే ఒక మాదిరి చల్లని నిమ్మ రసం గాని, కొబ్బరి నీరు, పళ్ళరసం లేదా మరేదైనా చల్లని పానీయం త్రాగడం మంచిన్నారు. తీవ్రమైన ఎండలో బయటికి వెళ్ళినప్పుడు తలతిరుగుట మెదలైన అనారోగ్య సమస్యలు ఏర్పడితే దగరలో ఉన్న వైద్యుణ్ణి సంప్రదించి ప్రాథమిక చికిత్స పొంది వడ దెబ్బ బారిన పడకుండా వుండాలన్నారు.

మాంసాహారం తగ్గించి, తాజా కూరగాయల్ని ఆహారంగా తీసుకోవాలన్నారు. వడ దెబ్బకు గురైనవారిని వెంటనే దగ్గలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్చి వైద్యశాల అందించాలన్నారు. ఉ. 10 గం.ల నుడి సా.4 గంటల వరకు ఆరు బయట ఎక్కువ శారీరక శ్రమతో కూడిన పని చేయరాదన్నారు. పిల్లలు, గర్భిణి స్త్రీలు, వృద్ధులు వేసవిలో వడదెబ్బకు గురికాకుండా మరింత శ్రద్ధ తీసుకోవాలన్నారు.

ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేసేందుకు సమీకరణ కోసం

# తెలుగుదేశం,జనసేన భాజపా పార్టీల ఉమ్మడి సమావేశం



**కొత్తపేట ఏప్రియల్ 2.విశ్వం వాయిస్ దినపత్రిక:** రావులపాలెంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పాల్గొనే ప్రజాగళం ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేసేందుకు సమీకరణ కోసం తెలుగుదేశం,జనసేన భాజపా పార్టీల ఉమ్మడి సమావేశాన్ని కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జోన్ – 2 ఇంచార్జ్ సుజయ్ కృష్ణరంగారావు,నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు,పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,బిజెపి అధికార ప్రతినిధి తమనంపూడి రామకృష్ణరెడ్డి,తెలుగు రైతు నాయకులు ఆకుల రామకృష్ణ,కే వి సత్యనారాయణ రెడ్డి మరియు కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులను ఘనంగా సత్కరించిన సుభాష్



**కొత్తపేట ఏప్రియల్ 2. విశ్వం వాయిస్ న్యూస్** పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, టిడిపి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి దంపతులను రామచంద్రపురం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ మర్యాదపూర్వకంగా కలిశారు. జోన్ 2 ఇంచార్జి సుజయ్ కృష్ణ రంగారావు అమలాపురం ఎంపీ అభ్యర్థి హరీష్ మాధురి తో కలిసి ఆయన కొత్తపేటలోని రెడ్డి సుబ్రహ్మణ్యం నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులను ఘనంగా సత్కరించారు. అనంతరం రేపు కొత్తపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో జరిగే టిడిపి అధినేత చంద్రబాబు పర్యటన పై చర్చించారు.

# కాంగ్రెస్ రూరల్ అభ్యర్థిగా 'బాలేపల్లి మురళీధర్'

**- జాబితా విడుదల చేసిన పార్టీ అధిష్టానం**

**– రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**



కాంగ్రెస్ పార్టీలో నాలుగు దశాబ్దాల సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు శిష్యుడు బాలేపల్లి మురళీధర్ సేవలను పార్టీ గుర్తించింది. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుంచి 2024 మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల బరిలోకి దిగేందుకు ఆయన పేరును అధిష్టానం ఖరారు చేసింది. ఈ మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం విడుదల చేసిన ఎమ్మెల్యే అభ్యర్థుల తొలి జాబితాలో ఆయన పేరు ప్రకటించడం జరిగింది. ప్రస్తుతం ఆయన పిసిసి కార్యదర్శిగా, రాజమహేంద్రవరం రూరల్ ఇన్‌చార్జ్‌గా, నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. పార్టీ అధిష్టానం ఏ బాధ్యత అప్పగించినా అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. రాష్ట్ర విభజన తరువాత ప్రాభవం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి మళ్లీ జవసత్వాలు తేవడంతో పాటు పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితుల్కైన వారిని చేర్చుకుంటూ బలోపేతం చేసేందుకు కృషిచేస్తున్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల బరిలోకి దిగేందుకు అవకాశం కల్పించిన అధిష్టానానికి బాలేపల్లి మురళీధర్ కృతజ్ఞతలు తెలియచేసారు. రూరల్ నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని నివాసం ఉంటున్న తనకు ఉన్న పరిచయాలతో పార్టీని ముందుకు నడిపిస్తానని పేర్కొన్నారు. రానున్న రోజులన్నీ కాంగ్రెస్ పార్టీ మంచి రోజులేనని అన్నారు.

# పురుషోత్తపట్నం స్థానిక సంఘాలలో ఘనంగా ఈస్టర్ వేడుకలు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నంలోని స్థానిక సంఘాలలో ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు జరిగాయి. స్థానిక దైవ సేవకులు బ్రదర్ పి.రత్నరాజు మాట్లాడుతూ క్రీస్తు ప్రభువు పునరుత్థానం అయిన మహోన్నత రోజు ఈస్టర్ అని క్రైస్తవులు పునరుత్థాన శక్తితో ఆధ్యాత్మికంగా ఎదగాలని అన్నారు. మండలం వ్యాప్తంగా ఈస్టర్ పండుగ వేడుకలను గ్రామ గ్రామాన నిర్వహించడం జరిగిందని అన్నారు. 2024 సంవత్సరంలో మంచి పరిపాలన అందించే నాయకులు కావాలని ప్రార్థనలు చేశారు. క్రీస్తు సందేశాన్ని భక్తులకు విశ్వాసులకు అందించారు. శుభ శుక్రవారం రోజున శిలువ శ్రమను, శిలువ మరణమును అనుభవించి మూడవ దినము ఆదివారం రోజున పునరుత్థానము అయ్యారని దైవజనులు
రత్న రాజు చెప్పారు. ఆయన తన రక్తములతో పాపాలను కడిగి క్షమాగుణాన్ని అందించారని అన్నారు. క్రీస్తు ప్రభువు పట్ల విశ్వాసము కలిగిన వారికి ఆయన అనుగ్రహం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ప్రభువు చూపిన మార్గములో శాంతి,సహనం,పరస్పర సహకార గుణాలతో అన్ని వర్గాలు జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సేవకులు రత్నరాజు రాజా సంఘ పెద్దలు, ముప్పిడి ఏసు ,నాగరత్నం, సరోజినీ, గంగారత్నం, టి.బెంజిమేన్,మాకే వినాయకరావు, యవనస్తులు,స్థానిక సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏప్రియల్ 3 నుంచి 6 వరకు పెన్షన్లు పంపిణీ

**- కలెక్టర్ మాధవీలత**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** ఏప్రిల్ నెలల్లో సామాజిక భద్రత పెన్షన్‌లను సవరించిన విధానానికి సంబంధించి ఏప్రిల్ 3 నుంచి 6వ తేదీ వరకు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత తెలియ చేశారు. మంగళవారం సాయంత్రం జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో, బ్యాంకర్ల తో కలెక్టర్ ఛాంబర్ నుంచి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా పెన్షన్‌లను పంపిణీ కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇంటింటికీ పంపిణీ కి సంభందించి విభిన్న వికలాంగ వర్గానికి చెందిన, తీవ్రమైన అనారోగ్యాల వర్గం కింద అనారోగ్యంతో ఉన్నవారు, మంచం పట్టిన వారికి, వీల్ చైర్లకు పరిమితమైన, సైనిక సంక్షేమ పింఛన్లు పొందుతున్న యుద్ధవీరుల వృద్ధ వితంతువులు, మానవతా సమస్యల దృష్ట్యా%జ% అటువంటి వారి ఇంటి వద్దకే అందజేయాల్సి ఉంటుందన్నారు. పై వర్గాలకి చెందిన వారికీ కాకుండా మిగిలిన వారికి గ్రామ మరియు వార్డు సచివాలయాలలో పింఛన్ల పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. : పైన పేర్కొన్న అంశాలకు అనుగుణంగా, మిగిలిన పెన్షనర్లకు, గ్రామ/వార్డు సచివాలయాలు ద్వారా పంపిణీ చేయడానికి సంసిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా సేర్ప్ (%ాజుౌా%) మార్గదర్శకాల జారీ చేయడం జరిగిందన్నారు. ఏప్రియల్ 3 వ తేదీ బ్యాంకుల నుంచి నగదు ఉపసంహరించి, ఉదయం 11 గంటల నుంచి పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏప్రియల్ 4 వ తేదీ నుంచి గ్రామ %డ% వార్డు సచివాలయాల పని గంటలు ప్రతిరోజు ఉదయం 9.00 నుండి రా.7.00 గంటల వరకు, పెన్షన్లు పూర్తిగా పంపిణీ చేయబడే వరకు సచి వాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. విలేజ్ %డ% వార్డు సెక్రటేరియట్‌లలో తగిన సిబ్బంది మరియు సామగ్రిని అందుబాటు లో ఉంచాలి. పింఛనుదారుల కోసం తగిన నీడ, సీటింగ్ , త్రాగునీటికి అవసరమైన ఏర్పాట్లు చేయడం , అసౌకర్యం కలగకుండా చూసుకోవడం కోసం సంబంధిత గ్రామ పంచాయతీలు బాధ్యత వహించాలి. జిల్లాలో సుమారు 2,43,000 మంది పెన్షన్ పంపిణీ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని స్పష్టం చేశారు.

**జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, రాజమహేంద్రవరం వారిచే జారీ**

సచివాలయాల ద్వారా పెన్షన్ పంపిణీ వివరాలూ ప్రజలకి తెలియ చెయ్యాలి. ఎంపీడివో లు , మున్సిపల్ కమీషనర్లు బ్యాంకుల నుంచి డబ్బు ఉపసంహరించ డానికి వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు, వార్డు సంక్షేమ అభివృద్ధి సెక్రటరీ, పంచాయతీ కార్యదర్శి %డ% సంక్షేమ %డ% విద్య సహాయకుల ద్వారా పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలి. ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 6 లోగా పెన్షన్ పంపిణీ పూర్తి చెయ్యాల్సి ఉంటుందన్నారు.

# పెన్షన్ రూ.2000 చేసిన తెలుగుదేశం పార్టీ



**కొత్తపేట ఏప్రియల్ 2. విశ్వం వాయిస్ న్యూస్.** వాలంటీర్ వ్యవస్థను ఎన్నికల నియమావళి కి లోబడి ఎన్నికల కమిషనర్ విధులకు దూరంగా ఉంచిన కారణంగా వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ఇతర పెన్షన్ దారులకు ప్రత్యామ్నాయ మార్గంగా సచివాలయ సిబ్బందితో తక్షణమే పెన్షన్ అందివ్వాలని కోరుతూ కొత్తపేట మండల పరిషత్ కార్యాలయంలో సూపర్డెంట్ కి తెలుగుదేశం పార్టీ నాయకులు వినతిపత్రం అందించారు. ఎన్నికల నిబంధనలో భాగంగా వాలంటరీ వ్యవస్థను విధుల నుండి తప్పిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఎన్నికల నిబంధనలను అందరూ పాటించాలి ముఖ్యంగా ప్రభుత్వం నియమ నిబంధనలను అనుసరిస్తూ పరిపాలన సాగించాలి.పెన్షన్ దారులకు గ్రామ సచివాలయ సిబ్బందితో పెన్షన్ అందించకుండా రాజకీయం చేసి లబ్ధి పొందాలని అధికార పార్టీ నేతలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. ఈనెల వాలంటీర్ ద్వారా పెన్షన్ ఇవ్వకపోవడానికి కారణం టిడిపి పార్టీపై నెడుతున్నారు. వారి అసమర్ధతను కప్పిపుచ్చుకోవడానికి టిడిపి పై నెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు.ఎన్నికల అప్పుడు అన్ని వ్యవస్థలు ఎన్నికల కమిషన్ ఆదేనుసారం పనిచేయాలనే విషయం ప్రజలకు తెలుసు.ప్రజలను తప్పుదోవ పట్టిస్తే నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు.ఒక నెల పెన్షన్ ఏ కారణం చేతనైనా తీసికోకపోయినా రెండు నెలలు పెన్షన్ ఒకేసారి తీసుకునే పాత పద్ధతిని అమలు చేస్తామని చంద్రబాబు నాయుడు తెలియజేశారు.అంతేకాకుండా టిడిపి అధికారంలో పెన్షన్ లబ్ధిదారులు మూడు నెలల పెన్షన్ ఒకసారి తీసుకోవచ్చు అని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముందుగానే తెలియజేశారు. ఇప్పుడున్న ప్రభుత్వంలో ఒక నెల పెన్షన్ తీసుకోకపోతే ఆ పెన్షన్ ఇవ్వకపోగా మూడు నెలలు వరుసగా తీసుకోకపోతే పెన్షన్ రద్దు చేస్తూన్నారు. ఇటువంటి వాటికి టిడిపి అధికారంలోకి రాగానే స్వస్తి పలుకుతోంది.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టిడిపి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. వాలంటరీ వ్యవస్థను రద్దు చేయబోమని ఇప్పటికే చంద్రబాబు నాయుడు తెలియజేశారు. పెన్షన్ దారుల్లారా వైసిపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దు. రూ 200 ఉన్న పెన్షన్ ను రూ 2000 చేసి పెన్షన్ దారుల పక్షాన తెలుగుదేశం పార్టీ ఆనాడే నిలిచింది. ఇప్పుడు పెన్షన్ రూ 4000 రూపాయలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని టిడిపి నాయకులు తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట మండల టిడిపి నాయకులు కంఠంశెట్టి శ్రీనివాస్, బండారు సత్తిబాబు, బూసి భాస్కరరావు, విల్లా మారుతి, వాసంశెట్టి సత్యనారాయణ, గుబ్బల మూర్తి, దూనబోయిన ప్రదీప్, కొప్పుశెట్టి వెంకటేశ్వరరావు,మట్ట బాలు, ఆనాల మనోజ్, శీలం కొండబాబు, ముద్రగడ పణి, టి. సీతారామరాజు, పాలంగి ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపుల్లో కార్మికులకు పనిలేకుండా చేసింది మీరే



**కొత్తపేట ఏప్రియల్ 2. విశ్వం వాయిస్ న్యూస్.** ఇసుక ర్యాంపుల్లో యంత్రాలతో పనులు చేయిస్తున్న మీరా కార్మికుల గురించి మాట్లాడేది ఇసుక అనుమతులను బహిరంగంగా చూపించే దమ్ముందా జగ్గిరెడ్డి ప్రకృతి వనరులకు దోచుకుని ప్రభుత్వ సొమ్ము దండుకుంటుంది మీరు కాదా కార్మికులు చేయాల్సిన పనులు యంత్రాలతో చేయించి దోచుకుంది మీరే కదా ఇసుక ర్యాంపుల్లో కార్మికులు చేయాల్సిన పని జేసీబీ,ప్రొక్లెయిన్ వంటి యంత్రాలతో చేయించి కార్మికులకు పనిలేకుండా చేయడమే కాకుండా నయానో భయానో వారిని తీసుకెళ్లి కలెక్టర్ కి పిర్యాదు చేయడం చిర్ల జగ్గిరెడ్డి అడ్డకోలు పాలనకు నిదర్శనమని కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన,భాజపా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేటలోని బండారు బులిసత్యం, చంద్రవతి కాపు కల్యాణ మండపంలో జరిగిన పత్రికా సమావేశంలో సత్యానందరావు మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను త్రవ్వడమే కాక ఇసుక త్రవ్వకాలను అడ్డుకుంటుందని ఆరోపించడం వైసిపి నేతల పిచ్చికి పరాకాష్ఠని హేళన చేశారు.ర్యాంపుల్లో ఇసుక త్రవ్వకాలకు అనుమతులు ఉండుంటే మీడియా సమావేశంలో పాత్రికేయ సోదరులకు ఆ అనుమతుల పత్రాన్ని బహిరంగంగా చూపించే దమ్ము ఉందా అని సత్యానందరావు సవాల్ విసిరారు.ప్రకృతి వనరులు దోచుకోవడమే కాక ప్రభుత్వ ఖజానాను చేరాల్సిన సొమ్మును అడ్డంగా దోచుకుంటూ గురివింద గింజ సామెతను తలపిస్తున్నారని అన్నారు.ట్రాక్టర్ కు 500 రూపాయలు,6 చక్రాల లారీకి 1000 రూపాయలు,10 చక్రాల లారీకి 1500 రూపాయలు,12 చక్రాల లారీకి 2000 రూపాయలు అక్రమ వసూళ్లు చేస్తున్నారని ఇటీవల గోపాలపురం ఇసుక ర్యాంపులో ధర్నా నిర్వహించిన లారీ ఓనర్ అసోసియేషన్కు ఏ సమాధానం చెప్పారని ప్రశ్నించారు.అక్రమ వసూళ్లు చేసి జేబులు నింపుకున్న జగ్గిరెడ్డి వాహనాల యజమాలకు అండగా ఉంటామన్నట్టు చెప్పడం విడ్డూరంగా వుందని అన్నారు.
ప్రకృతి వనరులు దోచుకుని మీ సొంత ఖజానా నింపుకున్నారని,మీ అక్రమ సంపాదనకు అడ్డుకుంటున్నామనే మాపై నిందలు వేస్తున్నారు తప్ప కార్మికుల,వాహన యజమానులపై ప్రేమతో కాదని తెలిపారు.మీ అక్రమ సంపాదన కోసం కార్మికుల,వాహన యజమానుల అడ్డుపెట్టుకుని వారి జీవితాలతో రాజకీయం చేయొద్దని సత్యానందరావు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కే వీ సత్యనారాయణరెడ్డి,కంఠంశెట్టి శ్రీనివాస్,బూసి భాస్కరరావు,ఈదల సత్తిబాబు,వాసంశెట్టి సత్యనారాయణ, ప్రసన్న, ఆనంద్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

# శంఖవరంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ... !



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరంలోని సచివాలయం 3 లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. శంఖవరం మండల వైద్య ఆరోగ్య శాఖ, మండల ప్రజా పరిషత్తు, సచివాలయశాఖ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసారు. రాష్ట్రంలో ఎన్నికల పౌర ప్రవర్తనా నియమావళి అమలులో ఉండటంతో రాజకీయ వాసనలూ లేకుండా కార్యక్రమాన్ని శంఖవరం ప్రభుత్వ ఆస్పత్రి ద్వితీయ వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ్ రాజీవ్ కుమార్ ప్రారంభించారు. హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్, నేత్ర విభాగం, ఆరోగ్యశ్రీ, రక్త పరీక్షలు, మందుల పంపిణీ వంటి కౌంటర్లను ఏర్పాటు చేశారు. సచివాలయం పరిధిలో వైద్య పరీక్షలు చేయించు కనేందుకు అంతర్జాలంలో మొత్తం 379 మంది వరకూ నమోదు చేయించుకున్నప్పటికీ వీరిలో కొందరు ఎండల కారణంగానూ, ఇంకొందరు వృద్ధులు, వికలాంగులు సహాయకులు లేక శిబిరానికి హాజరు రాలేక పోయారు. రోగులు అందరికీ రక్త ప్రసరణ, రక్త శాతం నమోదు, మధుమేహం, మూత్రం, డెంగ్యూ, ఈసీజీ, కఫం, మలేరియా, బరువు తూకం వంటి ఏడు రకాల వైద్య పరీక్షలను చేసారు. రోగుల కోసం 76 రకాల మందులను అందుబాటులో ఉంచారు. రోగులకు శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వితీయ వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ రాజీవ్ కుమార్, ఎముకల వైద్యులు సత్యసాగర్, గైనకాలజీ వైద్యురాలు వెంకటరత్నం, ప్రత్తిపాడు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం కంటి వైద్యురాలు కంటి వైద్య నిపుణురాలు పిఎంఎల్. ప్రియాంక వైద్య పరీక్షలను చేసారు. రోగులు అందరికీ జగనన్న ఆరోగ్య సురక్ష సంచీలను, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఎండలు మండుతూ ఉన్నప్పటికీ రోగులకు వైద్య శిబిరంలో మాత్రం ఏ ఇబ్బందీ లేకుండా కార్యక్రమం అంతా సజావుగా సాగిందని శంఖవరం, రౌతులపూడి మండలాల జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ఇంఛార్జి వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ రాజీవ్ కుమార్ "విశ్వం వాయిస్ న్యూస్" తో అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి పి.హెచ్.ఎన్. కే.మేరీ, సి.హెచ్.ఓ. మేరీరత్నం, ఏఎన్ఎంలు గ్లోరీ, సుగుణ, లక్ష్మీకుమారి, ఎం.ఎల్.హెచ్.పి.ఆశ కార్యకర్తలు కోగూరి నాగమణి, జక్కల సూర్యకాంతం, జక్కల సునీత, ఫైడిమల్ల విజయ, గనిల నూకరత్నం, జి.నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మాతో ఉన్నది మోడీ, మేము రెఢీ

**ఎన్నికల ప్రచారం పై కార్యచరణ**

**విలేకరుల సమావేశంలో ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి:- ఎం శివరామ కృష్ణం రాజు**



**బిక్కవోలు విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం రంగాపురం గ్రామంలో అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి శివరామకృష్ణంరాజు విలేఖర సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరిని, రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ ను, పలువురు పార్టీ పెద్దలను,,మరియుజనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ ను కలిసి రాజకీయ పరిస్థితులు, భవిష్య కార్యాచరణ, ఎన్నికల ప్రణాళిక పై చర్చించడం జరిగింది. రేపటినుండి కొంతమంది పార్టీ పెద్దలను కలిసి ఎన్నికలకు అవసరమైన సామాగ్రి, ప్రచార సరళి , కార్యక్షేత్రంలో ఏ పనులు అయితే ముందు చేయాలో వాటిని గురించి చర్చించడం జరుగుతుందని అనంతరం రాజమండ్రి పార్లమెంటు పరిధిలో ఈనెల 5వ తారీఖున ఎన్నికల ప్రణాళిక మరియు ప్రచారంలో బిజెపి ,జనసేన, టిడిపి నాయకులను కార్యకర్తలను కలుపుకుని ఎన్డీఏ అభ్యర్థి విజయం దిశగా మా ప్రణాళిక ఉంటుందని, ఎన్నికల ప్రచార వాహనాలకు పర్మిషన్లు అప్లై చేయడం జరిగిందని ఆరో తారీఖున కోర్ కమిటీ సమావేశం, ఎన్నికల ప్రణాళిక కమిటీ సమావేశం తర్వాత ప్రజల్లోకి ఎలా వెళ్లాలని దానిపైన కార్యాచరణ ఉంటుందని తెలియజేశారు

# కూనవరంలో ఎన్నికల ప్రచారం సాగిస్తున్న ప్రత్యూష దేవి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కూనవరం గ్రామంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ కుమార్తె బత్తుల ప్రత్యూష దేవి ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఆమె ప్రతి ఇంటికి వెళ్లి పరిస్థితుల్ని అడిగి తెలుసుకుంటూ వారికి భరోసా ఇస్తూ తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఏ ఇంటికి వెళ్లిన మాకు మంచి నీళ్ళు అందుబాటులో లేవని దూరం నుంచి మంచినీళ్లు కొనుక్కోవలసిన పరిస్థితి ఏర్పడిందని, డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేదని ప్రజలు తమ సమస్యలను తెలియజేసారు. ప్రత్యూష దేవి మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, కరెంటు బిల్లులు కూడా సామాన్యుడు కట్టలేని విధంగా పెరిగిపోయాయని, టిడిపి జనసేన బిజెపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి కులాయి ద్వారా మంచినీళ్లు అందిస్తామని డ్రైనేజీ వ్యవస్థను బాగు చేస్తామని లైట్లు సక్రమంగా వెలిగేటట్లు చేస్తామని అన్నారు. స్మశాన వాటిక విషయంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కారిచర్ల విజయశంకర్, వలవల రాజా కూనవరం గ్రామ కమిటీ నాయకులు తెలుగుదేశం జనసేన సీనియర్ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే నాయకుడు చంద్రబాబు

**- సంక్షేమం... సుపరిపాలన కూటమితోనే సాధ్యం**

**- 29 డివిజన్ ప్రచారంలో ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ – జనసేన – బీజేపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 29వ డివిజన్‌లో రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు ఆధ్వర్యంలో నగర టీడీపీ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో ఇంటింటి ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సంక్షేమం పాలన అందించేది కేవలం తమ కూటమికి అధికారంతోనే సాధ్యమని బీజేపీ నాయకులు క్షత్రియ బాలసుబ్రహ్మణ్యం సింగ్, స్థానిక టీడీపీ నాయకులతో కలిసి డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గానికి కూటమి అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో తనకు, రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దగ్గుబాటి పురంధేశ్వరికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఐదేళ్లూ గడ్డు రోజులు గడిచాయన్నారు. ఏం కోనేట్టు... తినేట్టు లేదన్నారు. ఉత్సాహంగా జరుపుకోవాల్సిన పండుగలను పెరిగిన ధరల కారణంగా తూతూ మంత్రంగా జరుపుకోవాల్సి వచ్చింది. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటడం వల్ల కార్మికులే అధికంగా ఇబ్బంది పడుతున్నారు. వైసీపీ ప్రభుత్వం కల్తీ మద్యం తీసుకొచ్చి పేదల జీవితంతో ఆడుకుంటోంది. లక్షల మంది రోజువారి కార్మికులు గత ఐదేళ్లగా ఉపాధి అవకాశలు లేక కష్టపడుతున్నారు. తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో ఇరవై లక్షల మంది రోజు వారి కూలీలకి ఉపాధి కల్పించింది. ఈ ఇదేళ్ల కాలంలో 13,500 మంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. త్వరలో మన ప్రభుత్వం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు రుంకాని విజయ్, కనకాల రాజు, అట్టాడ రవి, బోను ఈశ్వరి, కర్రి సతీష్, పిల్లి శ్యామ్, రాష్ట్ర, రాజమండ్రి పార్లమెంట్, నగర కమిటీ, వివిధ కమిటీల నాయకులు, అధిక సంఖ్యలో యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అల్లవరంలోని వాలంటీర్ ఉద్యోగానికి రాహుల్ రాజీనామా :

**మండలం లో మొట్ట మొదటి రాజీనామా లేకను ఎంపీడీఓ, సెక్రటరీ కి సమర్పించిన వాలంటీర్.....రాహుల్**



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** నిన్న అనగా అల్లవరం మండలం దేవగుప్తం గ్రామ సచివాలయానికి చెందిన పినమాల రాహుల్ తన స్వచంద సేవా ఉద్యోగానికి స్వచ్ఛందం గా రాజీనామా చేసారు. తన రాజీనామా లెటర్ ను దేవగుప్తం సెక్రటరీ, ఎంపీడీఓ కి సోమవారం అందించారు.రాహుల్ తన రాజీనామా లేఖ లో ఈ విధం గా పేర్కొన్నారు నేనూ అల్లవరం మండలం దేవగుప్త%శీ% వాలంటీర్ గా సేవలందిస్తున్న నేను నా వాలంటీర్ స్వచ్ఛంద సేవకు రాజీనామా చేశా సార్.. నా రాజీనామా పత్రాన్ని అల్లవరం మండలం ఎంపీడీవో కి సమర్పించడం జరిగింది. నేను స్వచ్ఛందంగా ఎందుకంటే నిరుద్యోగులుగా ఉన్న మాకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాగానే ఒక ఆలోచన చేసి నిరుద్యోగులుగా ఉన్న యువతి,యువకులందరినీ వాలంటీర్లుగా నియమించి మాకు ఒక ఉన్నత పదోన్నతి కల్పించారు... ఇప్పుడు ఎన్నికల కమిషన్ పెట్టిన ఆంక్షలు నిమిత్తం నేను అల్లవరం మండలం వాలంటీర్స్ అధ్యక్షుడుగా ఉన్న నేను జగనన్న గెలుపు కోసం మరియు విశ్వరూప్ గెలుపు కోసం స్వచ్ఛందంగా రాజీనామా చేశాను... నాకు మళ్ళీ జగనన్న ప్రభుత్వం రావాలి అనే బలమైన పట్టుదలతో ఈ నిర్ణయం తీసుకున్నాను అని రాహుల్ తన లేక లో తెలిపారు.

## అప్పులు చేస్తేనే జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు

**- కూటమి గెలుపుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు**

**- టీడీపీ కోఆర్డినేటర్ సత్తిబాబు, మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి**



**కరప, విశ్వం వాయిస్ న్యూస్:** అప్పులు చేస్తే గానీ సంక్షేమ పథకాలు అమలు చేయలేని దుస్థితికి రాష్ట్రాన్ని జగన్ ప్రభుత్వం తీసుకువెళ్లిందని టీడీపీ కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి విమర్శించారు. రాష్ట్ర భవిష్యత్తు నిర్దేశించే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. మండలపరిధిలోని సిరిపురం గ్రామంలో మంగళవారం కాకినాడ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ తనయుడు పంతం సందీప్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసులతో కలిసి వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు వివరించి, కూటమి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ, పార్లమెంట్ అభ్యర్థి తంగళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కి మద్దతుగా నిలిచి రెండు ఓట్లు గ్లాస్ గుర్తుపై వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పిల్లి దంపతులు మాట్లాడుతూ... అభివృద్ధితోనే సంక్షేమం ముడిపడి ఉండాలని, అప్పుడే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. సంక్షేమం పేరుతో జగన్ అభివృద్ధిని అటకెక్కించేశారని ఎద్దేవా చేశారు. వైసీపీ పాలనలో నియోజకవర్గాన్ని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. రాజధాని నిర్మాణం, పోలవరం పూర్తికావాలన్నా, ఏటా డీఎస్సీ, క్రమం తప్పని జాబ్ నోటిఫికేషన్లతో యువతకు మంచి భవిష్యత్తు ఉండాలంటే తెదేపా, జనసేన, భాజపా కూటమి వస్తేనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ కాటకంశెట్టి బాబి, ఎంపిటిసి కత్తుల ధనలక్ష్మి జనసేన, టీడీపీ నాయకులు చంద్రు వెంకన్న రాయ్ చౌదరి, కోటగిరి మహేంద్ర బాబు, చీపురుపల్లి జయేంద్రబాబు, రెడ్డి వీర వెంకట సత్యనారాయణ, పులపకూర శుభ మహేష్, పాట్నీడి రాంబాబు, పేపకాయల సత్తిబాబు, వై సుకుమార్, బండారు మురళి, చిక్కాల దొరబాబు, చిక్కాల సుబ్బారావు, నున్న సురేంద్ర, నున్న మాధవ్, చాట్ర ఇమ్మానియేల్, మద్దూరి స్వామి, బొజ్జ భవాని సాంబశివరావు, రెడ్డిపల్లి నారాయణరావు, తుమ్మలపల్లి మాచర్రావు, రెడ్డిపల్లి భాస్కర్, భోగిరెడ్డి కొండబాబు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీఅమలాపురంఅసెంబ్లీ అభ్యర్థిగా అయితా బత్తుల సుభాషిణి

**అమలాపురం రూరల్-విశ్వం వాయిస్**

ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే తాను వెళ్లిసమస్యలు పరిష్కారం అయ్యేవరకు ప్రజాలుకు అండగా నిలబడే నాయకురాలుకు అయితాబత్తుల సుభాషినికి కాంగ్రెస్ పార్టీ మరోసారి ఎన్నికల్లో పోటీ అవకాశం కల్పించింది.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం అయితా బత్తుల సుభాషిణి నియమించడం జరిగింది. ఈ సందర్భంగా అయితాబత్తుల సుభాషిని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడే సామాన్య కార్యకర్తను గుర్తించి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అదృష్టం కల్పించిన సోనియా గాంధీ ,ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ఏపీసీసీ చీఫ్ షర్మిలరెడ్డి, సి డబ్ల్యు సి ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, జిల్లా ఇన్చార్జ్ సుంకర పద్మశ్రీ ,ఏఐసీసీ సభ్యులు చీకట్ల అబ్బాయి, పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్ కు ఆమెకృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో మండలాధ్యక్షులు పట్టణ అధ్యక్షులు వివిధ విభాగాల రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ పార్టీ పెద్దలు, కార్యకర్తలు అమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందున పలు నాయకులు సుభాషినికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఆర్.టి.ఐ పరిరక్షణ కమిటీ సదస్సు

**- హాజరుకావాలని మంత్రిని కోరిన జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు**




**వరంగల్, విశ్వం వాయిస్ దినపత్రిక:** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర స్రవంతి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏప్రిల్ 6వ తేదీన అంబేద్కర్ భవన్లో జరిగే అవగాహన సదస్సుకు హాజరుకావాలని మంత్రిగారిని కలిసి ఆహ్వానం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు,సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు చట్టం. సెక్షన్ 3 ప్రకారంగా సమాచారాన్ని పొందే హక్కు ప్రతి భారతీయ పౌరుడి యొక్క హక్కు.సామాన్యుడికి ఏ ఆఫీస్కు వెళ్లిన పని చేయించు కోవడం, తనకు కావాల్సిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం భారతదేశమంతటా అమల్లోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని, ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు. ఇంతకుముందు పార్లమెంటు లేక విధానసభ లేక విధాన పరిషత్ సభ్యులకు మాత్రమే ఈ సౌకర్యం ఉండేది, కానీ ఈ చట్టం ద్వారా ప్రజలందరికీ అవకాశం కలిగింది. ప్రభుత్వ అధికారులు అడగకపోయినా వారంతట వారే విధి విధానాలు, ఉద్యోగుల బాధితులు మొదలైన 17 అంశాల గురించి సెక్షన్ 4(1)(బి) ప్రకారం సమాచారం ఇవ్వాలి.సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయ పౌర సమాచార అధికారి, పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారుల పేర్లు ,వారి ఫోన్ నెంబర్లను, ప్రజలకు కనిపించే విధంగా బోర్డు మీద స్పష్టంగా రాసి సెక్షన్ 4(4) ప్రకారం స్థానిక అధికారిక భాషలో సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలి.సమాచార హక్కు భారత పౌరుల ప్రాథమిక హక్కు. ప్రజాస్వామ్య ప్రభుత్వం ప్రజల యొక్క ప్రాథమిక హక్కు, ప్రభుత్వంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయం లో ఉన్న రికార్డులలోని సమాచారానికి పొందే హక్కు భారత దేశంలో ఉన్న ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు.ఈ హక్కు రాజ్యాంగం చే కల్పించబడిన రాజ్యాంగ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలలో ఏ ప్రభుత్వ శాఖలకు గాని, ప్రభుత్వ అధికారులకు గానీ లేదు. ఈ హక్కును ప్రభుత్వంలోని ఏ ప్రభుత్వ విభాగం వారు నిరాకరించిన అది భారత రాజ్యాంగాన్ని అందులోనీ అధికారణలను ఆ ప్రభుత్వ వ్యవస్థను దిక్కరించినట్లు, అలాగే వారికి ఇచ్చిన స్వేచ్ఛను, దాని విలువను గుర్తించినట్లుగానే భావించుకోవాలి. సెక్షన్ 6(1) ప్రకారంగా సమాచారం కోసం దరఖాస్తు చేసుకొవాలి. సెక్షన్ 6(2) ప్రకారం సమాచారం కోసం దరఖాస్తు చేసుకునే దరఖాస్తుదారుడు కారణాలు చెప్పనక్కర్లేదు. సెక్షన్ 6(3 )ప్రకారం సమాచారం కోసం రాసిన దరఖాస్తు ఇతర ప్రభుత్వ శాఖలదైతే వారికి బదిలీ చేయాలి.

సెక్షన్ 7(1) ప్రకారం కోరిన సమాచారంలో వ్యక్తి స్వేచ్ఛ, జీవన స్వేచ్ఛల, జీవన మరణాల పరిధైతే 48 గంటలలో, మిగతా విషయాలలో నైతే 30 రోజులో సమాచారం ఇవ్వాలి.సెక్షన్ 7(6) ప్రకారం దరఖాస్తుదారునికి 30 రోజులలో సమాచారం అధికారులు ఇప్పించకపోతే ఉచితంగా కోరిన సమాచారాన్ని ఇవ్వాలి.ఇలా సమాచార హక్కు చట్టం గురుంచి యువకులలో చట్టాల పరంగా అవగాహన కల్పించి, వాళ్లని చైతన్యపరిచే విధంగా, అవినీతిని అంతం చేయడమే ముఖ్య ఉద్దేశంగా స్థాపించినటువంటి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశానుసారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో అవగాహన సదస్సు 6న శనివారం రోజున అంబేద్కర్ భవన్లో నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమానికి యువత అధిక సంఖ్యలో పాల్గొని అవగాహన సదస్సుని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ ఫోరం అధ్యక్షులు నమిండ్ల హరీష్, కార్తిక్,అఖిల్,అరవింద్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవాశాలలో వ్యక్తిగతంగా పించన్లు పంపిణీ మేలు

**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**

జిల్లా కలెక్టర్ విజయ సునీత పాడేరు,



అల్లూరి జిల్లాలో బ్యాంకులు తక్కువగా ఆవాశాలు ఎక్కువగా ఉన్నందున ఫించన్లను వ్యక్తిగతంగా పంపిణీ చేయిస్తేనే మంచిదని, జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత తన అభిప్రాయాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి తెలిపారు. వేసవిలో త్రాగునీటి సరఫరా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, విద్యుత్ సరఫరా, పించన్ల పంపిణీ తదితర అంశాలపై సోమవారం జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర సి ఎస్. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. ఎస్. జవహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో రాష్ట్రంలో ఎక్కడా త్రాగునీటికి ఎటువంటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి చెరువులను, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిస్థాయిలో నింపుకోవాలన్నారు. నీటి నిల్వలననుసరించి వేసవి మొత్తం త్రాగునీటి సరఫరాకు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. రాష్ట్రంలో రానున్న రోజులలో వేడి గాలులు అత్యధికంగా వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో, అందుకు తగిన విధంగా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో నీటి సంరక్షణ పనులు, మంచినీటి చెరువుల డీసిల్టింగ్ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సామజిక పెన్షన్ పంపిణీపై వివిధ జిల్లాల కలెక్టర్ల అభిప్రాయాలను సి ఎస్ అడిగి తెలుసుకున్న సందర్భంలో కలెక్టర్ విజయ సునీత తన అభిప్రాయాన్ని పై విధంగా తెలియజేసారు. అన్ని జిల్లాల అభిప్రాయాలు తెలుసుకున్న సిఎస్ ఈ రోజే రాష్ట్ర ప్రభుత్వం తగు మార్గదర్శకాలు జారీ చేస్తుందని, వాటిలో తమ జిల్లాలలో అనుకూలమైన విధానాన్ని పాటించాలని సూచించారు.

జిల్లాలో చేపడుతున్న పనులను జిల్లా కలెక్టర్ విజయ సునీత వివరిస్తూ ప్రస్తుత వేసవిలో జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని, కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించి తగు సూచలు జారీ చేసామని తెలిపారు. శివారు ప్రాంతాలకు కూడా త్రాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మెట్ట ప్రాంతాలలో బోర్ వెల్స్ పరిశీలించి, మరమ్మతులు అవసరమైన వాటికి మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకువచ్చేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి వి. మురళి, ఆర్ ఆర్ డబ్ల్యు ఎస్ ఇఇ లీల క్రిష్ణ, డిఇఇ ప్రకాష్, డిపిఓ కొండల రావు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఒలంపియాడ్స్ శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

**ఏలేశ్వరం. ఏప్రిల్ 2. విశ్వం వాయిస్ న్యూస్...**

ఏలేశ్వరం:ఇటీవల జరిగిన అంతర్జాతీయ ఒలింపియాడ్స్ లో స్థానిక శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పలు బహుమతులు గెలుచుకున్నారని ప్రిన్సిపాల్ జోసెఫ్ తెలిపారు. మొదటి ఐదు స్థానాలను మరియు అత్యధిక బంగారు పథకాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను రాజమండ్రి జోనల్ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం ఎం.సురేష్, మరియు పిఠాపురం మరియు మండపేట రీజినల్ ఇంచార్జ్ పి.శ్రీనివాస్ అభినందించారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వైద్యులు డాక్టర్ విజయ్ బాబు విద్యార్థుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు రాబోయే రోజులలో అనేక రంగాలలో ఉన్నతమైన స్థాయిలో ఉండాలని, అందుకు ఇప్పటి నుంచే ఇలాంటి అంతర్జాతీయ ఒలింపియాడ్స్ పరీక్షలు మరియు అనేక పోటీ పరీక్షలకు మరింతగా ప్రిపేర్ అయి విజయఅవకాశాలు అందిపుచ్చుకోవాలని తెలిపారు. తదుపరి ఆయన చేతుల మీదుగా విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు గ్రాండ్ ప్రైజ్ లెనోవా టాబ్, ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో జి.విజయ్ కుమార్, ప్రైమరీ ఇంచార్జ్ అరుణ జ్యోతి, హైస్కూల్ డీన్ కే.కృష్ణ, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.




# నా జీవితం తెలుగు జాతికి ప్రజా సేవకి అంకితం

### టిడిపి అభ్యర్థి మిరియాల శిరీష దేవి



**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం, రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**

గంగవరం మండలం మొల్లేరు గ్రామంలో గంగవరం మండల అధ్యక్షులు పాము అర్జున్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మండల బి. సి గర్జన మరియు మండల ఉమ్మడి పార్టీ ల ఆత్మ సమావేశం నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిధి గా ఎన్ డి ఎ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష ,తెలుగు దేశంనియోజకవర్గం పరిశీలకులు చెల్లబోయిన శ్రీనివాస రావు , జనసేన సమన్వయకర్త కుర్ల రాజశేఖర్ రెడ్డి, బీజేపీ ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి కుంజం వెంకటేశ్వర్లు దొర శారపు పాపారావు దొర పాల్గొన్నారు.ఎన్ డి ఎ ఉమ్మడి అభ్యర్థి మిరియాల శిరీష మాట్లాడుతూ బీసీలకు, ఎస్సీ, ఎస్టీ న్యాయం చేసింది ఒక ఎ న్. డి. ఎ మాత్రమే అని,బీసీలకు న్యాయం జరగాలి అన్న ఎన్.డి. ఎ అధికారంలోకిరావాలని, వైసీపీ దుర్మార్గ ప్రభుత్వం వెంటనే గదే దింపాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్. డి. ఎ కూటమి అన్ని ఎన్ డి ఎ ప్రభుత్వం వచ్చిన వెంటనే సంక్షేమానికి పెద్ద పిటా వేస్తామని , సాగునీరు ఇబ్బందులు లేకుండానే చేస్తానని, పూర్తికాని సిమెంట్ రోడ్లు పూర్తి చేస్తామని, ఇప్పుడు వచ్చే పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచి ఇబ్బంది లేకుండా అందజేస్తామని తెలుగు దేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు సూపర్ సెక్స్ పథకాలు నియోజకవర్గం అమలు చేస్తాం హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీమండల అధ్యక్షులు శారపు పోతురాజు, జనసేన అధ్యక్షులు కుంజం సిద్దు, తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి దుమ్ముల భాను ప్రకాష్,దేవి పట్నం అధ్యక్షులు వెంకటేశ్వరావు, రంపచోడవరం తెలుగుదేశం అధ్యక్షులు కారం సురేష్,రంపచోడవరం మండలం జనసేన అధ్యక్షులు శ్రీనివాస్ ,రాష్ట్ర ఎస్టి సెల్ కార్యదర్శి పామర్తి వీరబాబు,సీనియర్ నాయకులు దుమ్ముల రాంబాబు మొల్లేరు తెలుగు దేశం గ్రామ నాయకులు గుత్త శ్రీరాములు, కనకాల అప్పారావు, కమ్మరి రాంబాబు, కెల్లా సాగర్ , మేడిశెట్టి రమణ బీజేపీ నాయకులు పోలిశెట్టి సూర్యచంద్ర, చిన్నలదొర, కుంజం రమేష్ దొర, ఆవుల దుర్గాప్రసాద్ కట్ట వెంకన్న జనసేన నాయకులు ఉపాధ్యక్షులు విష్ణు,మండల యూత్ అధ్యక్షులు గవరరాజు, రాంబాబు,గోపాల్ బాలుదొర, దేవిపట్నం మండల అధ్యక్షుడు...చారపు వెంకటరాయుడు

సీనియర్ నాయకులు కొమరం దొరబాబు,తాళ్లూరి పవన్ కుమార్ రెడ్డి, సారపు ఉదయ్ కిరణ్, రంపచోడవరం ఉపాధ్యక్షుడు రాగల సురేష్.. శ్రీనివాసు దుర్గాప్రసాద్ మారేడుమిల్లి మండలం అడ్డతీగల మండలం జయరాము సాయి, స్వర్ణ, అన్ని క నాగేశ్వరరావు, యట్టం నాగేశ్వరరావు, జట్ల శ్రీనివాస్, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలుపాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**కరప, విశ్వం వాయిస్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో ఓయువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం కరప పోలీస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామచంద్రాపురం మండలం ఓదూరు గ్రామానికి చెందిన బుంగా తనీష్ మాధవన్(15) సమీప గ్రామమైన కరప మండలం వేములవాడకు మోటార్ సైకిల్ పై ఉదయం తన స్నేహితుడును కలవడానికి వెళ్తున్న సమయంలో కరప మండలం పెద కొత్తూరు గ్రామ శివారు జానకిరామ రైస్ మిల్లు వద్ద ఆర్టీసీ బస్ ఢీ కొట్టడంతో తనీష్ మాధవన్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వెంటనే కాకినాడ జీజీహెచ్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

## పదవి విరమణ సన్మాన కార్యక్రమం

**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**



అల్లవరం మండలం గుడాల పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి తేదీ 31.3. 2024 తేదీన గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన ఆడ బాల రాజేశ్వరరావు (రాజా) పదవి విరమణ సన్మాన కార్యక్రమం మండల పరిషత్ అల్లవరం నందు ఎంపీడీవో బిఎస్ కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగింది.. ఈ కార్యక్రమంకు పంచాయతీరాజ్ కార్యదర్శి అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ఎస్ఎస్ సురపరాజు రాజు , ఈఓ పి ఆర్ %డ% డి ఎన్ వి వి సత్యనారాయణ , ఎంఈఓ కిరణ్ బాబు, ఆర్డబ్ల్యుసి ఏఈ స్వామి, ఏపీవో శ్రీనుబాబు, కుటుంబ సభ్యులు సహచర కార్యదర్శులు సచివాలయ ఉద్యోగులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కరించడం జరిగింది.

## ఇంటి వద్దకే పెన్షన్ అందించే చర్యలు తీసుకోవాలి...



**ఏలేశ్వరం. ఏప్రిల్ 2 . విశ్వం వాయిస్ న్యూస్...**

ప్రత్తిపాడు నియోజకవర్గ ఎన్ డి ఏ. అభ్యర్థి మరియు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వరుపుల సత్యప్రభా రాజా ఆదేశాల మేరకు ఏలేశ్వరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సూతి బూరయ్య గారు మరియు ఎంపీపీ ఏలేశ్వరం మండలం గొల్లపల్లి బుజ్జి అధ్యక్షతన మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవోకి వినతి పత్రం అందించారు వృద్ధులకు మరియు వికలాంగులకు ఇతర పెన్షన్ లబ్ధిదారులకు ఇంటి వద్ద పెన్షన్ అందించేలా చర్యలు తీసుకోవాలి వాలంటరీలకు బదులుగా ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని గ్రామ కార్యదర్శులు వినియోగించుకుని లబ్ధిదారులకు ఇంటి వద్దనే పెన్షన్ అందజేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో అన్ని గ్రామాల టిడిపి నాయకులు జనసేన నాయకులు మరియు పాల్గొన్నారు...

# వైసిపి పెన్షన్ రాజకీయం

**- వలంటీర్లను రోడ్డున పడేస్తు పార్టీకి ప్రచారం చేయాలని ఒత్తిడి**

**- వీళ్ళను ఎన్నికలకు ఉపయోగించు కోవాలని దురుద్దేశంతో వైసిపి నేతలు వాలంటీర్లను రాజీనామాల బాట**

**- పిసిసి ప్రధాన కార్యదర్శి ఆకుల భాగ్య సూర్యలక్ష్మి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** మూడు నెలల జీతం తామే ఇస్తామని వాలంటీర్లు రాజీనామా చేసి వైసీపీకి ప్రచారం చేయాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. ప్రతి వాలంటరీ వద్ద 50 ఇళ్లకు సంబంధించిన సేకరించిన సమాచారం ఉంది. ఆ సమాచారాన్ని దుర్వినియోగం చేస్తూ పార్టీకి ప్రచారం చేయాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. మళ్లీ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వస్తుంది,మళ్లీ మిమ్మల్ని తీసుకుంటాం అని వాలంటీ లను నమ్మిస్తున్నారన్నారు. ఒక్క సారి రాజీనామా చేశారు అంటే... ఇక వాలంటీర్ కానట్లే... రాజీనామాలు చేసి..వైసీపీ కోసం పని చేసిన వారి గురించి పట్టించుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉండదు.ఈ విషయం వాలంటరీ గుర్తించాలన్నారు.పైగా.. చేసినతప్పులకు కేసులు పెట్టినా ఆశ్చర్యం ఉండదు.అందుకే వాలంటీర్ల తమ భవిష్యత్తు కోసం ఆలోచించుకోవాలని హితువు పలికారు. వాలంటీర్లను ఎలాగూ ఈసీ నియంత్రిస్తుందని తెలుసు కాబట్టి వృద్ధాప్య పెన్షన్లను లేటు చేసేందుకు పెద్ద ప్రణాళికే వేసింది వైసిపి. సామాజిక పెన్షన్ల కోసం కనీసం 1900 కోట్లు కావాల్సి ఉంది.కానీ ఖజానాలో నాలుగైదు వందల కోట్లు కూడా లేవని తెలుసు అందుకే ఈ పెన్షన్ల రాజకీయం రాజకీయం.

### వాలంటరీ పదవుకు రాజీనామా...

**ఏలేశ్వరం. ఏప్రిల్ 2 . విశ్వం వాయిస్ న్యూస్...**



ఏలేశ్వరం మండలం, లింగంపర్తి గ్రామానికి చెందిన సుందరనీడి సూర్య ప్రకాష్ వైస్సార్సీపీ ఏలేశ్వ రం మండలం సోషల్ మీడియా కో కన్వీనర్ పదవి కి మరియు వాలం టీర్ ఉద్యోగం నకు రాజీనామా చేసి ప్రత్తిపాడు టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఎన్ డి ఏ.ఎమ్మెల్యే అభ్యర్థి వరరుపుల సత్య ప్రభ రాజా సమక్షంలో టీడీపీ చేరారు.ఈ సందర్భంగా సత్య ప్రభ రాజా మాట్లాడుతూ రాబోయ ఎన్ డి ఏ. ప్రభుత్వం లో వాలంటీర్ ల సేవలు వినియోగించు కొంటాము అన్నారు. ఈ కార్యక్రమం లో లింగంపర్తి గ్రామ టిడిపి నాయకులు నాయకులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులకు జగనన్న పాలనలోనే సంక్షేమం

**- రాజకీయ చైతన్యం రావాలి -నాయి బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ భరత్,డాక్టర్ గూడూరి,రౌతు,**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక :** నిస్వార్థంగా పది మందికీ సేవచేసే నాయి బ్రాహ్మణులలో కూడా రాజకీయ చైతన్యం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అన్నారు. మంగళవారం నగరంలోని నటరాజ్ థియేటర్ పక్కన కృష్ణా నగర్ కొత్త రోడ్డు వీవీ గార్డెన్స్ లో నాయి బ్రాహ్మణులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీ భరత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నోటి దురుసుతనంతో ప్రతి సామాజిక వర్గాన్ని ఏ విధంగా అవమానించారో అందరికీ తెలుసన్నారు. తోకలు కత్తిరిస్తామని, ఆ కులంలో పుట్టాలని ఎవరైనా అనుకుంటారా అని..ఇలాంటి అనుచిత వ్యాఖ్యలతో రాష్ట్ర ప్రజల ఆగ్రహానికి గురయ్యారు అన్నారు. ఇటువంటి నేతలు వారి స్వలాభాన్ని చూసుకుంటారే తప్పిస్తే రాష్ట్రానికి చేసేదేమీ ఉండదన్నారు. ముఖ్యమంత్రి జగనన్న పేదల సంక్షేమానికి లక్షల కోట్లు వెచ్చిస్తున్నారని, అనేక సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో చోటు సంపాదించుకున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధి అంటే ప్రజల కష్ట సుఖాలు తెలుసుకుని తదనుగుణంగా పని చేయాలన్నారు. జగనన్న పేదల అవసరాలు, కష్టాలు, అవస్థలు తెలుసు కాబట్టే వారికేమి కావాలో వాటిని సమకూరుస్తున్నారని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం ప్రతి సామాజిక వర్గం చట్ట సభలలో అడుగు పెట్టాలనేదే సీఎం జగనన్న ఆశయం అన్నారు. నాయి బ్రాహ్మణులు కూడా రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో చొచ్చుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంపీగా రాజమండ్రి నగరాన్ని అభివృద్ధి చేశానని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఆదిరెడ్డి కుటుంబం ఏకంగా16 సంవత్సరాలు మేయర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పదవులు అనుభవించి రాజమండ్రి నగరానికి చేసిన మేలేమీ లేదన్నారు. ఇప్పుడు నన్నూ ఎమ్మెల్యే చేయండంటూ అదే కుటుంబంలో నుంచి మరొకరు ప్రజల వద్దకు వస్తున్నాడని..ఇదేమైనా వారసత్వ రాజకీయమా, కుటుంబ పాలనా, రాచరిక వ్యవస్థా అని ప్రశ్నించారు. ముందు ఎమ్మెల్యేగా ఆదిరెడ్డి భవానీ ఈ నగరానికి ఏమి అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పాలన్నారు. కనీసం ఎమ్మెల్యేగా నగర ప్రజల వద్దకు వచ్చిందీ లేదన్నారు. గత ఎంపీ మాగంటి మురళీమోహన్ ఓట్లకు ప్రజల వద్దకు వచ్చారు తప్పిస్తే నెగ్గిన తర్వాత నగరానికి చేసిందేమీ లేదన్నారు. ఎవరో ముఖ్యులకు తప్ప ప్రజలకు కనిపించింది కూడా లేదన్నారు. మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకుపోయే నాయకులను 'పొలిటికల్ దొంగలు' అంటారన్నారు. ఆ కోవలోకి 15 సంవత్సరాలు మేయర్లుగా చేసిన, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే చేసిన టీడీపీ నేతలంతా వస్తారన్నారు. ఎంపీగా ప్రజలు నాకిచ్చిన అవకాశాన్ని నగర అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశానని చెప్పారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే రాజమండ్రి రూపు రేఖలు సమూలంగా మారుస్తానని తెలిపారు. రాజమండ్రి అభివృద్ధి జరిగిందని భావిస్తే నాకు ఓటెయ్యండి, అభివృద్ధి జరగకపోతే ఓటు వేయవద్దని ఎంపీ భరత్ అన్నారు. నాయి బ్రాహ్మణ ప్రతినిధులు మాట్లాడుతూ రాజమండ్రి నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్న మార్గాని భరత్ రామ్ ను ఎమ్మెల్యేగా గెలిపించి తీరతామని ప్రకటించారు. మంచి చేసే నాయకులను ఎన్నుకోవడం ద్వారా సమాజాభివృద్ధిలో మనమూ కీలక పాత్ర పోషించినట్లే అవుతుందని అన్నారు. సమావేశంలో రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, రాజమండ్రి లోక్‌సభ వైసీపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, బీసీ జేఏసీ ఛైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, నక్కా శ్రీనగేష్, అజ్జరపు వాసు, అందనాపల్లి సత్యనారాయణ, నక్కా చిట్టిబాబు, నాయి బ్రాహ్మణ సంఘ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు సీఎం జగన్ కు లేదు



**పి. గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్**

2019 ఎన్నికల సమయంలో 25 ఎంపీలు వైకాపా నుండి గెలిస్తే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తానని చెప్పిన సీఎం జగన్ అధికారులకు వచ్చిన తరువాత ప్రత్యేక హోదా సాధించడం మానేసి కేంద్రంలోని బిజెపితో రహస్య స్నేహాన్ని కొనసాగిస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన సీఎం జగన్ కు 2024 ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు జంగా గౌతం అన్నారు. ఈ మేరకు ఆయన పి. గన్నవరం మండలంలోని లంకల గన్నవరం గ్రామంలో పి. గన్నవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వంటేద్దు బాబీ అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.60 ఉండే మద్యం బాటిల్ ధరను రూ. 220 పెంచి సగటు పేదవాడి నుండి సంవత్సరానికి రూ.5,70,000 దోచుకుంటున్నారని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వం కేవలం మధ్యలోనే కాకుండా ఇసుక, నిత్యవసర సరుకులు, పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందన్నారు. అదేవిధంగా దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తప్పనిసరిగా ప్రత్యేక హోదా చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితులు మెరుగుపడాలన్న, రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న రాష్ట్రానికి ప్రత్యేక హోదా అవసరమని ఆ ప్రత్యేక హోదా ఇవ్వడంలో భారతీయ జనతా పార్టీ, తీసుకురావడంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విఫలమయ్యాయి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి పూర్తి సహకారాన్ని అందిస్తుందని రానున్న ఎన్నికలలో ప్రజలందరూ దేశంలో ఇండియా కూటమి గెలుపుకు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులను, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు అసెంబ్లీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టాల జోగేశ్వర రావు, పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మచవరపు శివన్నారాయణ, నెల్లి వెంకటరమణ, వర్ల నాగేశ్వర రావు, ములపర్తి మోహనా రావు, అప్పరి శ్రీ రాములు, నీతిపూడి బాల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## శంఖవరం తెలుగు దేశంలో 50 కుటుంబాలు చేరిక




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన శంఖవరం గ్రామానికి చెందిన 50 కుటుంబాల సభ్యులు అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలో చేరారు. కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలలో ఒకరైన మండల కేంద్రం శంఖవరంనకు చెందిన పర్వత సురేష్ స్వగృహంలో ఆయన ప్రోత్సాహంతో, ఆయన ఆధ్వర్యంలోనే మంగళవారం సాయంత్రం ఈ చేరికలు జరిగాయి. శంఖవరం గ్రామానికి చెందిన వార్డు నెంబర్ తంగెళ్ల సోమరాజు, మాజీ వార్డు నెంబర్ కటారి రాముడు, కటారి నాగ సత్యనారాయణ, బద్దేటి రాజులు, కటారి సత్యనారాయణ, మడికి సత్తిబాబు, మడికి అనిల్, బొమ్మిడి సురేష్, సోమిశెట్టి కన్నా, సోమిశెట్టి సూర్య, అడపా సుబ్బు, కటారి సత్యనారాయణ, జలసూత్రం అప్పన్న, జలసూత్రం సత్యనారాయణ తదితరుల కుటుంబాల సభ్యులు అందరూ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి మహిళా నేత, తెలుగు దేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిని వరుపుల సత్యప్రభ సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. వీరందరి మెడలో టీడీపీ కండువాలను వేసిన సత్యప్రభ వారిని పార్టీలోనికి సాదరంగా సగౌరవంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి. ఉపాధ్యక్షుడు వెన్నా ఈశ్వరుడు (శివ), నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు, వజ్రకూటం మాజీ సర్పంచ్ కీర్తి సుభాష్, శంఖవరం మండల పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావు, టిడిపి, జనసేన, బిజెపి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మరొక్కసారి నన్ను ఆశీర్వదించండి -పినిపే విశ్వరూప్

**అమలాపురం రూరల్- విశ్వం వాయిస్**

ఎన్నికల నిబంధనలను అడ్డుపెట్టుకుని ఎలక్షన్ కమిషన్ పై ఒత్తిడి తెచ్చి అవ్వ, తాతలకు పింఛన్ ఇవ్వకుండా చంద్రబాబు అడ్డుపడ్డారని రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. అమలాపురం రూరల్ మండలం తాండ వపల్లి, వన్నెచింతలపూడి గ్రామాలలో మంత్రి విశ్వరూప్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ సియం జగన్ మానస పుత్రికని, చంద్రబాబు రాజకీయాలతో పింఛన్ ఇవ్వకుండా అడ్డుకుని చేసి న చివాలయాలు వద్ద పడిగాపులుపడే పరిస్థితి తీసుకువచ్చారన్నారు. ఎన్నికుయుక్తులుపన్నిన్నా వచ్చే ఎన్నికల్లో వైస్సార్సీపీ భారీ మెజారిటీతో గెలుచి మళ్ళీ



సీఎం గా జగన్ అధికారం చెప్పడతారని ప్రజలు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అత్యధికమెజారిటీతో గెలిపించాలని కోరారు.అన్ని సంక్షేమ పథకాలు అందరికి అందాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వాలని ,అలానే అమలాపురం నియోజకవర్గంలో మరొక్కసారి నన్ను గెలిపించాలని విశ్వరూప్ కోరారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రపంచ ఆటిజం అవగాహన డే సంధర్భంగా పిల్లలకు అవగాహన

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక రాయుడుపాలెంలోని ఉమా మనోవికాస కేంద్రంలో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన ప్రపంచ ఆటిజం అవగాహన డే సంధర్భంగా పిల్లలకు, ఉపాధ్యాయులకు శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించి బాలబాలికలకు ప్రొటీన్ బిస్కట్ పేకెట్లు పంచిపెట్టారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ అద్యక్షుడు డా నాగేంద్ర మాట్లాడుతూ.. ప్రపంచ ఆటిజం అవేర్‌నెస్ డే అనేది ఏటా ఏప్రిల్ 2న అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన రోజు , ప్రపంచ వ్యాప్తంగా ఆటిస్టిక్ వ్యక్తుల గురించి అవగాహన పెంచడానికి చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్యసమితి సభ్య




దేశాలను ప్రోత్సహిస్తుంది అని అన్నారు. రాష్ట్ర ఐడిఎ సిడిహెచ్ కన్వీనర్ డా అడ్డాల మాట్లాడుతూ.. ఆటిజం ఉన్న చాలా మంది పిల్లల్లో కళ్లు, చెవులు, ముక్కు వంటి ఇంద్రియాలు సున్నితంగా పనిచేస్తాయని, కొత్త వస్తువులు, రుచి, రంగులకు పెద్దగా స్పందించరని, మాటలు సరిగ్గా పలకలేరని, రెండేళ్లకే అమ్మా, నాన్న, తాత, అత్త వంటి మాటలు పలకాలి. అవి కూడా పిల్లలు పలకడం లేదంటే వారికి ఆటిజం ఉందేమోనని అనుమానించాలన్నారు. ఆటిజం సాధారణంగా బాల్యంలోనే లక్షణాలను చూపిస్తుందని వైద్యులు దీన్ని రెండేళ్ల వయసులోపే నిర్ధారిస్తారని, తల్లిదండ్రులు పసిబిడ్డలలో ప్రారంభ సంకేతాలను ముందే గుర్తించి వైద్యులను సంప్రదించడం అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణ, రెడ్డి, ఉపాధ్యాయులు, బాలబాలికలు పాల్గొన్నారు.

# మళ్ళా జగనన్నే రావాలి

**-చంద్రబాబు వస్తే మాకు న్యాయం జరగదు -రోడ్డెక్కి నిరసన తెలిపిన పెన్షన్దార్లు..**

**-రాజమండ్రి ఎంపీ భరత్ వద్ద తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన లబ్ధిదారులు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే రావాలని, సీఎంగా జగనన్నే ఉండాలని, వాలంటీర్ల వ్యవస్థ కొనసాగించాలని అవ్వాతాతలు, దివ్యాంగులు తదితర పెన్షన్దార్లు నినదించారు. సోమవారం రాజమండ్రి ప్రెస్ క్లబ్ వద్దకు వచ్చిన వందలాది పెన్షన్ లబ్ధిదారులు ఎంపీ భరత్ వద్ద తమ గోడు వెళ్ళబుచ్చుకున్నారు. అక్కడికి సమీపంలోని జై గణేష్ చౌక్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ నెలా ఒకటవ తేదీన వాలంటీర్లు తమ ఇంటి తలుపుకొట్టి గుడ్ మార్నింగ్ చెప్పి రూ.3 వేలు పెన్షన్ చేతిలో పెట్టేవారని తెలిపారు. తమ కష్ట సుఖాలు తెలుసుకుని తమ కుటుంబ సభ్యుల్లో ఒకరుగా వాలంటీర్లు ఉండేవారన్నారు. ప్రతి నెల మాదిరిగా పెన్షన్ కోసం ఉదయం 4.30 గంటల నుంచీ ఎంతో ఆశగా నిరీక్షించినా వాలంటీర్ రాలేదని, తమకు పెన్షన్ అందలేదన్నారు. ఎంపీ భరత్ ప్రెస్ క్లబ్ వద్ద ఉన్నారని తెలిసి ఇక్కడకు వచ్చినట్లు లబ్ధిదారులు తెలిపారు. గతంలో టీడీపీ చంద్రబాబు పాలనలో పెన్షన్ శాంక్షన్ అవ్వడం గగనమయ్యేదని, తీరా శాంక్షన్ అయిన పెన్షన్ తీసుకోవాలంటే ఎండలో క్యూ లైన్లో గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చేదని చెప్పారు. ఆకలేసినా, వడగొట్టి పడిపోయినా, అనారోగ్యం వచ్చినా ఎవరూ పట్టించుకునే వారు కాదన్నారు. చంద్రబాబుకు మా అవ్వాతాతంటే ఎందుకో కడుపుమంట తెలియదని, మానవత్వం తెలియదని లబ్ధిదారులు మండిపడ్డారు. చంద్రబాబు వల్లనే మాకు ఒక ఇల్లూ లేదు, తినడానికి తిండి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి పాలన వచ్చాక నెల నెలా క్రమం తప్పకుండా పెన్షన్ అందుతోందని, ఇంటికే



వాలంటీర్లు వచ్చి ఇస్తున్నారని..ఇంత చక్కని పాలన మరెవరూ ఇవ్వలేరని అన్నారు. తమకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే కావాలని, చంద్రబాబు పాలన వద్దని బిగ్గరగా పెన్షన్ లబ్ధిదారులు నినదించారు. చంద్రబాబు పాలనలో పడిన అవస్థలు తలచుకుంటేనే భయమేస్తోందని, జన్మభూమి కమిటీలకు డబ్బులిచ్చి పెన్షన్ తీసుకోలేమని పలువురు వృద్ధులు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ భరత్ ను ఆ వృద్ధ మహిళలు ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని కన్నీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ వారిని ఓదార్చారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలు చూస్తోందని తెలిపారు. చంద్రబాబు కుళ్ళు కుతంత్రాలకు అవ్వాతాతలు ఇబ్బందులు పడటం శోచనీయం అన్నారు.

## ఆంధ్ర బ్యాంక్ పేరును పునః ప్రతిష్ట పచేయాలి

**- విభజన హామీల్లో ఒకటైన రాజమండ్రి సంస్కృతిక అకాడమీని సాధించాలి - రాజమండ్రి , కొవ్వూరు ప్రాంతాలను జంట నాగరాలుగా అభివృద్ధి జరగాలి**

**రాజమండ్రి ని పర్యాటక "హబ్" గా ప్రభుత్వం ప్రకటించాలి రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్. అధినేత - మేడా శ్రీనివాస్ , కోరారు**

రాజమండ్రిలో గల గోదావరి గట్టు పొడవును హైదరాబాద్ ట్యాంక్ బండ్ కి మించి అభివృద్ధి సాధించాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేసారు.

ఆంధ్రుల ఆత్మ గౌరవ ప్రతీక కు నిదర్శనంగా ఆంధ్ర పితామహుడుడు గోపరాజు పట్టాభి సీతా రామయ్య గారి చేత స్థాపింప భడిన "ఆంధ్ర బ్యాంక్" పేరును మోడీ సర్కార్ ఆంధ్రులపై ద్వేషం తో ఆ పేరును రద్దు చేసి యూనియన్ బ్యాంక్ లో విలీనం చేసిన వైనం క్షమించ రాని నేరంగా పరిగణించాలని ఆయన ఆవేదన చెందారు.



ఆంధ్ర బ్యాంక్ పేరును మోడీ సర్కార్ నిరంకుశంగా తొలగించినా ఆంధ్రప్రదేశ్ లో గల అధికార ,ప్రధాన ప్రతిపక్ష పార్టీలు మోనం వహించి మోడీ పట్ల వారికి గల భక్తిని విశ్వాసాన్ని, భయాన్ని చాటుకుంటున్నారు . భారతదేశంలో ఏ రాష్ట్రం లోను జరగని అన్యాయం ఆంధ్రులకు మాత్రమే జరుగుతుందని , ఏ రాష్ట్ర మాతృ బాష పైన వున్నటువంటి ప్రభుత్వ నామకరణాన్ని తొలగించే ధైర్యం, దమ్ము మోడీ సర్కార్ చేయలేదని , ఒక ఆంధ్రప్రదేశ్ పైనే మోడీ సర్కార్ విషం కక్కుతుందని , ఆంధ్రప్రదేశ్ కు ఏమి చేసారని మోడీ సర్కార్ కూటమి పొత్తులతో ఆంధ్రులను ఓట్లుకు యాచిస్తున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు.

విభజన హామీల్లో ఒకటైన 100 కోట్ల తో రాజమండ్రి సంస్కృతిక అకాడమీ సాధన కై ఎన్నడు రాజమండ్రి ప్రజా ప్రతినిధులు చట్ట సభల్లో గళం విప్పక పొగ అభివృద్ధి కోసం గొప్పలు చెప్పుకోవటం విశేషం. ఈ 5 ఏళ్ల కాలంలో రాజమండ్రి నుండి ప్రాతినిత్యం వహించిన చంద్రబాబు, జగన్ పార్టీల నేతలు ఎన్నడైనా రాజమండ్రి సమస్యలపై మాట్లాడిన దాఖలాలు ఉన్నాయా ! అని ఆయన ఘాటుగా స్పందించారు. సినిమా సెట్టింగులను అభివృద్ధిగా ప్రజలను నమ్మించే విధంగా ప్రజలను ఓట్లు అడగటానికి వస్తున్నారని ,ప్రజలు ఈ నేతలను ప్రశ్నించాలని ,ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన పేర్కొన్నారు. మనకు సంబంధం లేని ప్రాంతాలను , సాధ్యం కాని అభివృద్ధి ని కాకినాడ, రాజమండ్రి ని కలుపుదాం , గోదావరిని సముద్రంగా మారుద్దాం అని ఉత్తుత్తి మాటలు ,మోసపురిత మాటలతో రాజమండ్రి ప్రజలను మోసగిస్తున్నారని ,రాజమండ్రి కి పడమర హద్దు అయిన కొవ్వూరు ప్రాంతంను, రాజమండ్రి ప్రాంతంను జంట నగరాలుగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వానికి ఒక ప్రాజెక్ట్ నివేదిక ను సమర్పించే దిశగా నేతలు ఆలోచన చేయాలని ,కొవ్వూరు, రాజమండ్రి ప్రాంతాలను జంట నగరాలుగా తీర్చి దిద్దటానికి ఎన్నెన్నో అర్హతలు వున్నాయని , రెండు ప్రాంతాలు వ్యవసాయకంగాను, పారిశ్రామికంగాను ,రోడ్డు, రైల్వే , ఆకాశ ప్రయాణ ,రవాణా మార్గాలకు ఇప్పటికే అనువైనదిగాను,అభివృద్ధి మార్గంలో వున్న ప్రాంతాలని , నది జలాలు ,గనుల సంపద పుష్కలంగా వున్న ప్రాంతాలని , అభివృద్ధి కి, పథకాల ముసుగులో యాచనకు పెద్దగా తేడా తెలియని నేటి నేతలు రాజమండ్రి కి ప్రాతినిత్యం వహించటం గోదావరి ప్రాంత ప్రజలు దురదృష్టం గా భావించాలని ఆయన తీవ్ర మనస్థాపం చెందారు.

రాజమండ్రి గోదావరి పరివాహక ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెండటానికి ఎంతో అవకాశం వుందని , రాజమండ్రి గోదావరి గట్టు పొడవు అంత హైదరాబాద్ ట్యాంక్ బాండ్ కు మించి అభివృద్ధి ని సాధించవచ్చునని, ప్రజలు ఇచ్చిన అధికారాన్ని గంజాయి, బ్లేడు బ్యాచ్ లను పోషించటానికే తప్ప అభివృద్ధి పై దృష్టి సారించకపోవటం రాజమండ్రి ప్రజల నగర దురదృష్టం అని స్థానికేతరులు , రాజకీయ వ్యాపారస్తులతో రాజమండ్రి మహా నగరం తీవ్రంగా నష్టపోతుందని ఆర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తీవ్ర ఆవేదన చెందారు.

ఈ సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ సిమ్మా దుర్గారావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్ సర్వశ్రీ కాసా రాజు , ఎండి హుస్సేన్, దూడ్డే సురేష్,వర్ధనపు శరత్ కుమార్, వాడపల్లి జ్యోతిష్ , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్,సుంకర వెంకట భాస్కర రంగారావు, బసా సోనియా, గెద్దాడ సుందరి, మాసా వెంకట లక్ష్మి, బత్తెన శివన్నారాయం , అడపా శేషగిరి, మాసా అప్పాయమ్మ, మాసా రత్నకుమారి, మాసా లక్ష్మి, మాసా రాజులమ్మ , అడపా దేవుడు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన పోసికుమార్‌కు చిరుసత్కారం

**సీతానగరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

శనివారం ఉదయం సీతానగరం మండలం కాటవరం గ్రామంలో వైయస్సార్సీపి కార్యాలయం వద్ద మర్యాద పూర్వకంగా తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజాని ముత్యాల పోసికుమార్ కలవడం జరిగింది.ఈ సందర్భంగా జక్కంపూడి రాజా ఇటీవల గౌరవ డాక్టరేట్ అందుకున్న స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముత్యాల పోసికుమార్ కు చిరు సత్కారం చేయడం జరిగింది.
ఈ సందర్భంగా జక్కంపూడిరాజా మాట్లాడుతూ పోసి కుమార్ వృద్ధులకు దివ్యాంగులకు నిరంతరం సేవ చేస్తూ నిత్య అన్నదానంతో ఎంతోమందికి ఆకలి తీరుస్తూ అందరికీ ఆదర్శంగా ఉండే వ్యక్తిని అలాంటి పోసి కుమార్ కు గౌరవ డాక్టరేట్ లభించడం సంతోషంగా ఉందనిపోసి కుమార్ కు తాను అండగా ఉంటానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ముద్దాల అను, రూరల్ వైఎస్ఆర్సిపి నాయకులు సూర్యచంద్రరావు,వైయస్సార్సీపి దివ్యాంగుల విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదం ఫకీర్ పాల్గొన్నారు.



## పింఛన్ డబ్బులు మళ్లించిన ద్రోహి జగన్


**- వైసీపీ తీరుపై పిల్లి దంపతుల ఆగ్రహం**



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** ఖజానాలోని పింఛన్ డబ్బులు కాంట్రాక్టర్లకు మళ్లించిన ద్రోహి సీఎం జగన్‌మోహన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ రూరల్ నియోజవర్గం పరిధిలోని కరప మండలం యండమూరులో కాకినాడ రూరల్ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కూటమి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ, పార్లమెంట్ అభ్యర్థి తంగళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కి మద్దతుగా నిలిచి రెండు ఓట్లు గ్లాస్ గుర్తుపై వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పిల్లి దంపతులు మాట్లాడుతూ... పింఛన్ పేరుతో రాజకీయ లబ్ధి పొందేందుకు జగన్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అవ్వా తాతలకు పింఛన్లు పంపిణీ చేయకుండా ప్రతిపక్షాలపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చీఫ్ ఎలక్షన్ కమిషన్ ఉత్తర్వులను బూచీగా చూపి డబ్బు పంపిణీ ఎగ్గొట్టేందుకు, నిధుల ఇవ్వకుండా విపక్షాలపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆసహనం వ్యక్తం చేశారు. చివరి లబ్ధిదారుడి వరకు పింఛన్ ఇవ్వాల్సిందేనని, అడ్డదారుల్లో అస్మదీయులకు వేలకోట్ల బిల్లులు చెల్లించి, అవ్వాతాతల పింఛన్ డబ్బులు సొంత కాంట్రాక్టర్లకు పంచిపెట్టే హక్కు జగన్‌కు ఎవరిచ్చారని పిల్లి దంపతులు ప్రశ్నించారు. తక్షణమే అర్హులైన వారందరికీ పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేవారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ కాటకంశెట్టి బాబి, గ్రామ సర్పంచ్ మారేళ్ల శివ జనసేన, టీడీపీ నాయకులు చంద్రు వెంకన్న రాయ్ చౌదరి, కోటగిరి మహేంద్ర బాబు, బండారు మురళి, గంజా దుర్గాప్రసాద్, సర్వశుద్ధి లోవరాజు, విజ్జన లోవరాజు, ఆచంట సూరిబాబు, ఉడుము శ్రీనివాస్, దేవు వెంకన్న, పలివెల జానకీ రామయ్య, సర్వసిద్ధి ఏడుకొండలు, చాట్ర ఇమ్మానియేల్, మద్దూరి స్వామి, బొజ్జ భవాని సాంబశివరావు పలివెల త్రిమూర్తులు గాయత్రి, రెడ్డిపల్లి నారాయణరావు, తుమ్మలపల్లి మాచర్రావు, రెడ్డిపల్లి భాస్కర్, భోగిరెడ్డి కొండబాబు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## బాబుకు అవ్వాతాతలే షాక్ ఇస్తారు

**కరప, విశ్వంవాయిస్ న్యూస్:** ఒకటో తేదీనే వలంటీర్ల ద్వారా అందే పింఛన్ల ప్రక్రియను చంద్రబాబు అండ్ కో ఆపించడం హేయమని, బాబుకు ఎన్నికల్లో అవ్వా తాతలే తగిన బుద్ధి చెబుతారని జడ్పీటీసీ సభ్యుడు యాళ్ల సుబ్బారావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మీ సత్తిబాబులు తెలిపారు. కరపలో వారు మీడియాతో మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒకటో తేదీనే వలంటీర్ల ద్వారా అవ్వాతాతల ఇళ్ల వద్దకే పింఛన్ ను అందజేస్తోందని తెలిపారు. మందులకు, డయాలసిస్ పేషంట్లు, దివ్యాంగులు ఈ



పింఛన్ మొత్తం కోసం ఎదురు చూస్తుంటారని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో పింఛన్లను వలంటీర్లు పంపిణీ చేయకూడదని ఎన్నికల సంఘానికి టీడీపీ అండ్ కో ఫిర్యాదు చేశారని వారు మండిపడ్డారు. గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంటు మాత్రమే పింఛన్ పంపిణీ చేసే వీలు ఉంటుందని, ఆ ఉద్యోగి 20 రోజుల పాటు వృద్ధులకు పింఛన్ పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. తమను ఇబ్బందులకు గురిచేసే చంద్రబాబుకు అవ్వాతాతలే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పనున్నారని జడ్పీటీసీ సుబ్బారావు, ఎంపీపీ శ్రీలక్ష్మి సత్తిబాబులు పేర్కొన్నారు. ముందు నుంచే చంద్రబాబు, పవన్ కల్యాణ్ వలంటీర్లపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ తమ అక్కసు వెలగక్కుతున్నారని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో వైఎస్ఆర్ సీపీ కరప మండల అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు పాల్గొన్నారు.

సినీ వాయిస్ CINEMA



# పింక్? భామా కలాపం

టాలీవుడ్ లో ప్రియమణి ఎక్కువగా కమర్షియల్ చిత్రాల్లో గ్లామర్ రోల్స్ చేసింది. ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ లో ప్రియమణి వైవిధ్యమైన పాత్రలకు ప్రాధాన్యత ఇస్తోంది. నటన, అభినయం, డ్యాన్స్, అందం ఇలా హీరోయిన్ కి కావలసిన అన్ని కళలు ఉన్న నటి ప్రియమణి. వివాదాల జోలికి పోకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటూ వెళ్ళింది ప్రియమణి.

టాలీవుడ్ లో ప్రియమణి ఎక్కువగా కమర్షియల్ చిత్రాల్లో గ్లామర్ రోల్స్ చేసింది. ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ లో ప్రియమణి వైవిధ్యమైన పాత్రలకు ప్రాధాన్యత ఇస్తోంది. కెరీర్, పర్సనల్ లైఫ్ విషయంలో ప్రియమణి ప్లానింగ్ తో వ్యవహరించింది. సోషల్ మీడియాలో ప్రియమణి తరచుగా సోషల్ మీడియాలో గ్లామర్ ఫొటోస్ షేర్ చేస్తూ ఉంటుంది.

ఆమె వయసు రోజు రోజుకు తగ్గిపోతోంది అనిపించేలా యంగ్ లుక్ తో అదరగొడుతోంది. తాజాగా ప్రియమణి పింక్ డ్రెస్ లో చిరునవ్వులు చిందిస్తూ ఇచ్చిన ఫోజులు వైరల్ అవుతున్నాయి. ప్రియమణి చివరగా భామాకలాపం 2లో నటించింది. అదే విధంగా ఆమె నటించిన ఆర్టికల్ 370 కూడా విజయవంతంగా ప్రదర్శించబడుతోంది.



# రాధిక ఏంటి.. ఈ మంటలు



నేహా శెట్టి ప్రస్తుతం వరుస చిత్రాలతో దూసుకుపోతోంది. డీజే టిల్లు చిత్రం తర్వాత నేహా శెట్టికి సూపర్ క్రేజ్ వచ్చింది. నేహా శెట్టి ప్రస్తుతం వరుస చిత్రాలతో దూసుకుపోతోంది. డీజే టిల్లు చిత్రం తర్వాత నేహా శెట్టికి సూపర్ క్రేజ్ వచ్చింది. ప్రస్తుతం నేహా శెట్టి విశ్వక్ సేన్ సరసన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రంలో నటిస్తోంది. సిద్దు జొన్నలగడ్డతో కలసి డీజే టిల్లు చిత్రంలో మంచి కెమిస్ట్రీ పండించింది. దీనితో యువత అంతా ఆమెకి ఫ్యాన్స్ గా మారిపోయారు.

డీజే టిల్లు చిత్రం విజయం సాధించడంతో.. ఆ సక్సెస్ ని క్యాష్ చేసుకునే పనిలో ఉంది నేహా శెట్టి. నేహా శెట్టి చివరగా కిరణ్ అబ్బవరం సరసన రూల్స్ రంజన్ చిత్రంలో నటించింది. అలాగే కార్తికేయకి జోడిగా బెదురులంక 2012 చిత్రంలో నటించింది. మరోవైపు విశ్వక్ సేన్ కి జోడిగా గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రంలో నటిస్తోంది. ఇదిలా ఉండగా ఇటీవల టిల్లు స్క్వేర్ చిత్రం విడుదలైంది. ఈ చిత్రంలో నేహా శెట్టి కామియో రోల్ లో నటించింది.

దీనితో మరోసారి సోషల్ మీడియాలో రాధికా అనే పేరు తెగ వైరల్ అవుతోంది. అంతా రాధికా అక్కా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. టిల్లు స్క్వేర్ చిత్రంలో కథకి ఆమె పాత్రని బాగానే లింక్ చేశారు. ఈ చిత్రం చూస్తేనే ఆమె ఎలాంటి కామియో రోల్ చేసిందో అర్థం అవుతుంది. నేహా శెట్టి తాజాగా అద్భుతమైన లెహంగాలో ఫోజులు ఇచ్చింది. నేహా శెట్టి అందంతో మెప్పిస్తూ ట్రెడిషనల్ లుక్ లో మెరిసింది. ఆమె ఫోటోలకు నెటిజన్లు రాధికా అక్కా అంటూ కామెంట్స్ పెడుతున్నారు.

క్రీడా వాయిస్

# కేకేఆర్-రాజస్థాన్ గుజరాత్-ఢిల్లీ మ్యాచ్‌ల తేదీలు మార్చిన బీసీసీఐ



కోల్ కతా నైట్ రైడర్స్-రాజస్థాన్ రాయల్స్%ా% గుజరాత్ టైటాన్స్-ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్‌ల తేదీలను మార్చినట్టు బిసిసిఐ నేడు ఓ ప్రకటనలో తెలిపింది. కోల్ కతా నైట్ రైడర్స్-రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ ముందు పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 17న జరగాల్సి ఉంది. అయితే, ఈ మ్యాచ్‌ను ఒక రోజు ముందుకు, అంటే ఏప్రిల్ 16కి మార్చారు. ఈ మ్యాచ్‌కు కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా నిలవనుంది. అటు, గుజరాత్ టైటాన్స్-ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ తొలుత పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 16న జరగాల్సి ఉంది. అయితే, ఈ మ్యాచ్‌ను ఆ మరుసటి రోజుకు, అంటే ఏప్రిల్ 17వ తేదీకి రీషెడ్యూల్ చేశారు. ఈ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరగనుంది.

# మా పొరపాటుతోనే ఇంగ్లండ్‌కు వరల్డ్ కప్

## మాజీ అంపైర్ షాకింగ్ కామెంట్స్



లండన్: 2019 ఐసిసి వన్డే ప్రపంచకప్ ఛాంపియన్ ఇంగ్లండ్‌పై మాజీ అంపైర్ ఎరాస్మస్ షాకింగ్ కామెంట్స్ చేశాడు. ఇటీవల అంపైరింగ్ కెరీర్‌కు వీడ్కోలు పలికిన మరాయిస్ ఎరాస్మస్ తమ పొరపాటుతోనే ఇంగ్లండ్ విశ్వ విజేతగా నిలిచిందని చెప్పుకొచ్చాడు. 'న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్లో బెన్ స్టోక్స్ బ్యాట్ తగిలడంతో బంతి బౌండరీకి వెళ్లింది. దాంతో, నేను కుమర ధర్మసేన కాసేపు చర్చించి ఆరు పరుగులు ఇచ్చాం. అయితే.. మరుసటి రోజు ఉదయం ధర్మసేన 'మనం పెద్ద తప్పు చేశాం' అన్నాడు. ఇద్దరం సిక్స్, సిక్స్, అవును సిక్స్ అని సిగల్ ఇచ్చాం. కానీ, ఐదు పరుగులే ఇవ్వాల్సింది' అని ఎరాస్మస్ తెలిపాడు. ఐసిసి రూల్స్ ప్రకారం బ్యాటర్ పరుగు పూర్తి చేశాక ఓవర్ త్రోకు పరుగులు ఉండవు. ఒకవేళ పరుగు తీస్తున్న క్రమంలో బంతి ఓవర్ త్రో కారణంగా బంతి బౌండరీకి వెళ్తే అదనంగా 4పరుగులు ఇవ్వాలి. కానీ, ఈ నియమాలు పాటించని ఎరాస్మస్, ధర్మసేనలను అంపైర్ సైమన్ టైఫెల్ తీవ్రంగా విమర్శించిన సంగతి తెలిసిందే.

# లక్నో చేతిలో చిత్తుగా ఓడిన ఆర్సీబీ

## మయాంక్ మెరుపు బౌలింగ్

## హడలెత్తించిన లక్నో పేస్ బౌలర్

## సూపర్ జెయింట్స్‌కు రెండో విజయం



సొంత మైదానం చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వరుసగా పరాజయాల పాలవుతొంది. ఇవ్వాల లక్నోతో జరిగిన మ్యాచ్‌లో 182 పరుగుల ఛేదనలో.. ఆర్‌సీబీ బ్యాటింగ్ లైనప్ కుప్పకూలింది. 19.4 ఓవర్లలో 153 పరుగులకు ఆలౌంట్ అయ్యింది. ఫలితంగా ఆర్సీబీపై లక్నో 28 పరుగుల తేడాతో విజయం సాధించింది.


8 ఓవర్లలోపే ఆర్సీబీ కీలక వికెట్లు కోల్పోయింది.. విరాట్ కోహ్లీ (22), డూప్లెసిస్(19), రజత్ పాటిదార్ (29) పరుగులకే



పెవిలియన్ చేరారు. ఇక మహిపాల్ లోమ్రోర్ (33) పోరాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. లక్నో బౌలర్లలో మయాంక్ యాదవ్ మూడు వికెట్లు, నవీన్ ఉల్ హక్ రెండు వికెట్లు తీయగా., మణిమారన్ సిద్ధార్థ్, యశ్ రవిసింగ్ ఠాకూర్, మార్కస్ స్టోయినిస్ చరో వికెట్ దక్కించుకున్నారు. ఇక ఈ విజయంతో నాలుగు పాయింట్లు సాధించిన లక్నో జట్టు పాయింట్ల పట్టికలో 6వ స్థానం నుంచి నాలుగో స్థానానికి ఎగబాకింది.

ఇక అంతకముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది. ఓపెనర్ డికాక్ (81) పరుగులతో విజృంభించి ఐపీఎల్‌లో 22వ అర్ధశతకం బాదాడు. ఇక చివర్లో వచ్చిన పూరన్ 40 (నాటౌట్) పరుగుల వరద పారించాడు. కెప్టెన్ కేఎల్ రాహుల్ (20), మార్కస్ స్టోయినిస్ (24) పరుగులు చేసి పెవిలియన్ చేరుకున్నారు.

# మీరాభాయి చానుకు ఒలింపిక్స్ బెర్తు



ఫుకెట్(థాయిలాండ్): భారత స్టార్ మహిళా వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. వరల్డ్ వెయిట్‌లిఫ్టింగ్ ఫెడరేషన్ ప్రపంచకప్ గ్రూప్-బి మహిళల 49కిలోల విభాగంలో మీరాభాయి చాను మూడోస్థానంలో నిలిచింది. గత ఆసియా క్రీడల్లో గాయపడ్డ చాను పునరాగమనం తొలి పోటీలైన థారులాండ్‌లోని ఫుకెట్‌లో జరుగుతున్న ఐడబ్ల్యూఎఫ్ వరల్డ్ కప్‌లో బరిలోకి దిగింది. మొత్తంగా రెండు ప్రయత్నాల్లో మీరా 184 కిలోల(81 కిలోలు, 103 కిలోలు) బరువు ఎత్తింది. దాంతో, ఒలింపిక్స్ బెర్తు ఖరారు చేసుకున్న భారత తొలి వెయిట్‌లిఫ్టర్‌గా మీరా నిలిచింది. టోక్యో ఒలింపిక్స్‌లో మీరా వెండి పతకంతో మెరిసిన విషయం తెలిసింది.గాయపడి ఆరునెలల తర్వాత తొలిసారి లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొంటున్న చాను.. సోమవారం జరిగిన 49కిలోల విభాగంలో 184కిలోల బరువును లిఫ్ట్ చేసింది. స్నాచ్‌లో 81కిలోలు, క్లీన్ అండ్ జెర్క్‌లో 103కిలోల బరువును ఎత్తింది. 2017 ప్రపంచ ఛాంపియన్ అయిన 29ఏళ్ల ఛాను ప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 2వ స్థానంలో ఉంది. 2021లో జరిగిన ఆసియా ఛాంపియన్‌షిప్ పోటీల్లో భాగంగా స్నాచ్‌లో 88కిలోలు, క్లీన్ అండ్ జెర్క్‌లో 119కిలోల బరువును ఎత్తి ప్రపంచ రికార్డును తన పేర లిఖించుకుంది. పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన తొలి మహిళా లిఫ్టర్ మీరాభాయి చాను మాత్రమే.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com